

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

RNI-APTEL/2023/88162

న్యాయవాదుల సంక్షేమానికి
**కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**



6లో

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -4 | సంచిక - 200 | పేజీలు - 08 | వెల - 05/- | ఆదివారం 26-07-2026

## విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నాను

● ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించిన లోక్‌సభలో ప్రతిపక్ష నేత ● ప్రతి విద్యార్థికి, యువకుడికి అభినందనలు తెలిపిన రాహుల్ ● ప్రధాన డిమాండ్లు ఇంకా నెరవేరలేదన్న కాంగ్రెస్ అగ్రనేత ● మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ ● లాఠీఛార్జీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టు



## ఆరోగ్య భద్రతే లక్ష్యంగా 'సంజీవని

- ఆగస్టు నుంచి ఏపీలో సంజీవని ఆరోగ్య పథకం అమలు
- పరదాలు కట్టకుండా ప్రజల మధ్యకు వస్తున్నానన్న చంద్రబాబు



☛ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్

☛వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ

☛గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శ

*ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'సంజీవని' పథకాన్ని ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "మీ ఆరోగ్యం.. మీ బాధ్యత" అని ప్రజలకు పిలుపునిచ్చిన ఆయన, ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమం బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఆధునిక సాంకేతికతను జోడించి రూపొందించిన ఈ ప్రాజెక్టు విశిష్టతలను ప్రజలకు వివరించారు.*

**సంజీవని.. సమగ్ర ఆరోగ్య వ్యవస్థ**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. విద్య, వైద్యంపైనే ప్రతి కుటుంబం అధికంగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, ప్రజల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించేలా 'సంజీవని'ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ప్రతి పౌరునికి ఒక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, కుటుంబ సభ్యులందరికీ హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు. కేవలం వ్యాధి వచ్చాక చికిత్స అందించడమే కాకుండా, వ్యాధులు రాకముందే గుర్తించడం (ప్రెడిక్టివ్), నివారణ చర్యలు చేపట్టడం (ప్రివెంటివ్), అవసరమైనప్పుడు నాణ్యమైన వైద్యం అందించడం (క్యూరేటివ్) అనే త్రిముఖ వ్యూహంతో సంజీవని పనిచేస్తుందని



సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 80 లక్షల మంది తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయని, ఈ పరిస్థితిని మార్చేందుకే ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని అన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, మాతా-శిశు సంరక్షణ, మిగతా 2లో



రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల

## కేంద్రం దిగివచ్చింది

● కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
● అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం
● కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. మిగతాది 2లో

## నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి

కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలతో పెరిగిన ఒత్తిడి



● నీట్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
● నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషికి అదనపు బాధ్యతలు
● ప్రధాన్ రాజీనామాను తక్షణమే ఆమోదించిన రాష్ట్రపతి

దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వివాదం కేంద్ర మంత్రివర్గంలో కీలక మార్పుకు దారితీసింది. కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం నేపథ్యంలో, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మిగతాది 2లో

## కేంద్ర మంత్రి పదవికి రాజీనామా..



● కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ● కొద్ది గంటల్లోనే 'ఎక్స్' బయో నుంచి 'కేంద్ర మంత్రి' హోదా తొలగింపు ● నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కీలక నిర్ణయం ● దేశ వ్యతిరేక శక్తులు లబ్ధి పొందకుండా ఉండేందుకేనని వెల్లడి

నీట్ పేపర్ లీకేజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన కొద్ది గంటల్లోనే ఆయన తన 'ఎక్స్' ఖాతా బయోలో మార్పులు చేశారు. తన ప్రొఫైల్ నుంచి "కేంద్ర విద్యాశాఖ మంత్రి" అనే హోదాను తొలగించి, ప్రస్తుతం తనను "సంబల్‌పూర్ ఎంపీ"గా పేర్కొన్నారు. అలాగే బీజేపీ కార్యకర్తగా తన వివరాలను యథాతథంగా కొనసాగించారు.దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజీ, విద్యావ్యవస్థలోని అవకతవకలపై విద్యార్థులు నుంచి వెల్లువెత్తుతున్న మిగతాది 2లో



## యువతే చట్టసభల్లోకి రావాలి

☛21 ఏళ్లకే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తాం.

☛ఆగస్టు అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేస్తాం.

☛జెన్ జీ పోరాటం ఆగకూడదు: సీఎం రేవంత్‌రెడ్డి.

☛విద్యార్థులపై దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



హైదరాబాద్ దేశంలోని యువతకు రాజీవ్‌గాంధీ 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించారు. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు వయో పరిమితిని 21 ఏండ్లుగా నిర్ణయించారు. కానీ లోక్‌సభకు ?25 ఏండ్లు, రాజ్యసభకు 30 ఏండ్లు దాటితేగానీ ఎన్నిక కావడం లేదు. చట్టసభల్లో జెన్ జీ గ్రూపు వాళ్లు ?ఒక్క శాతం కూడా లేరు. జర్మనీ, యూకే లాంటి దేశాల్లో 18 ఏండ్లకే ఎంపీలు, ప్రధానమంత్రులయ్యే అవకాశముంది. అలా మన దగ్గర ఎందుకు కావొద్దు. చట్టసభల్లో పోటీచేసే వయస్సును 21 ఏండ్లకు కుదిస్తూ ఆగస్టు మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానించి కేంద్రానికి పంపుతాం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. నీట్ ప్రశ్నా పత్రాల లీక్ కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ, జంతర్‌మంతర్‌లో విద్యార్థులపై లాఠీఛార్జికి నిరసనగా శనివారం టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి వేలాదిగా యువత తరలొచ్చింది. జెన్‌జీనుద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ తీసుకున్న మిగతాది 2లో

## స్మగ్లర్లతో చేతులు కలిపిన ఫారెస్ట్ అధికారి..

● కడప జిల్లాలో రూ.1.5 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగల స్వాధీనం
● స్మగ్లర్లకు సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరెస్ట్
● అధికారి పాత్రపై లోతైన విచారణకు ఉప ముఖ్యమంత్రి ఆదేశం



ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే వారు ఎవరైనా సరే, ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. స్మగ్లింగ్‌కు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఉన్నట్లు తేలితే మరింత కఠినంగా వ్యవహరిస్తామని

## డిమాండ్లను అంగీకరించిన కేంద్రం...

నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ

● ప్రధాన డిమాండ్లకు కేంద్రం అంగీకరించడంతో నిరసన విరమించిన సీజేపీ ● నీట్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ● విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీ ● 36 రోజుల పాటు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కొనసాగిన ఆందోళన ● కేంద్ర మంత్రులు, సీజేపీ నేతల సంయుక్త మీడియా సమావేశంలో ప్రకటన



నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో గత కొన్ని వారాలుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తమ నిరసనను విరమించింది. తమ ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో పాటు, ఇతర డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రులు, సీజేపీ ప్రతినిధులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. మిగతాది 2లో

# నూతన కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి

మార్పుకు దారితీసింది. కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం నేపథ్యంలో, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా



చేశారు. ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. అనంతరం, ఆయన స్థానంలో సీనియర్ కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలను అప్పగిస్తూ మోదీ సర్కారు నిర్ణయం తీసుకుంది. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన తన రాజీనామాను సమర్పించారు. ప్రధానమంత్రి సలహా మేరకు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 75(2) ప్రకారం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను రాష్ట్రపతి తక్షణమే ఆమోదించారు. నూతన విద్యాశాఖ మంత్రిగా నియమితులైన 64 ఏళ్ల ప్రహ్లాద్ జోషి, కర్ణాటకలోని ధార్వాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 2004 నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా (2019–2024) సమర్థంగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన ఆహార (ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన), పునరుత్పాదక ఇంధన (పీఎం సూర్య ఘర్ యోజన) శాఖల మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కర్ణాటకలో మధ్యాహ్న భోజన పథకాలతో ఆయనకు గతంలో అనుబంధం ఉంది. ఈ నియామక ప్రకటన వెలువడే సమయానికి ప్రహ్లాద్ జోషి తన నియోజకవర్గంలో పర్యటనలో ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే ఆయన పర్యటనను అర్థాంతరంగా ముగించుకుని, హుబ్లీ నుంచి రాత్రి 7:30 గంటల విమానంలో ఢిల్లీకి తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, ధర్మేంద్ర ప్రధాన్ పదవీకాలంలో నూతన జాతీయ విద్యా విధానం (చీజ్రూ 2020) అమలుతో పాటు అనేక సంస్కరణలు జరిగాయని ప్రశంసించారు.

# యువతే చట్టసభల్లోకి రావాలి

డిమాండ్ చేస్తూ, జంతర్‌మంతర్‌లో విద్యార్థులపై లాఠీఛార్జికి నిరసనగా శనివారం టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి వేలాదిగా యువత తరలొచ్చింది. జెన్‌జీనుద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయంతోనే నూనుగు మీసాల యువకులు, సోదరీమణులు ఓటు హక్కు పొందగలిగారని చెప్పారు. పీవీనరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల్లో మేయర్లు, జడ్పీ చైర్మెన్ల వంటి పోస్టులకు ఎన్నికయ్యే వయస్సును 25 నుంచి 21 ఏండ్లకే తగ్గించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రధానమంత్రులు తీసుకున్న నిర్ణయంతోనే యువత 18 ఏండ్లకే ఓటు వేయగలుగుతున్నారనీ, 21 ఏండ్లకే స్థానిక సంస్థల్లో పదవులు సాధించగలుగుతున్నారని తెలిపారు. 21 ఏండ్లకే ఒక సోదరీమణి తిరువనంతపురం మేయర్‌గా ఎన్నికకావడానికి నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అవకాశమే కారణమన్నారు. లోక్‌సభలో 543 మంది ఎంపీలుంటే 30 శాతంగా ఉన్న జెన్‌జీకి ఒక్క శాతం లోపే ప్రాతినిధ్యం ఉందన్నారు. వారి సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభల్లోనూ వారి ప్రాతినిధ్యం పెరగాలని ఆకాంక్షించారు. దేశంలో అత్యున్నతమైన సివిల్ సర్వీసుకు 21 ఏండ్లకే ఎంపికయ్యే అవకాశం ఉందని చెబుతూ...21 ఏండ్లకే శ్రీలక్ష్మి, 22 ఏండ్లకే మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అనన్య ఐఏఎస్‌లుగా, 22 ఏండ్లకే ప్రస్తుత డీజీపీ సి.వి.ఆనంద్ ఐపీఎస్‌గా ఎంపికైన విషయాన్ని గుర్తు చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ కు ప్రదర్శనగా వెళ్లడం కాదు... రోడ్లపై నుంచి నేరుగా పార్లమెంట్‌లోకి వెళ్లేలా యువత ఉండాలన్నారు. 21 ఏండ్లకే లోక్‌సభకు పోటీ చేసే అవకాశముంటే సభలోనే జెన్ జీ గళాన్ని వినిపించే అవకాశముంటుందన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో ఏర్పాటయ్యే ప్రభుత్వంలో విద్యా శాఖ జెన్ జీ నేతకు ఇస్తామనీ, దీనిపై రాహుల్ గాంధీని, ఇండియా కూటమి నేతలను ఒప్పిస్తానని హామీనిచ్చారు. విద్యా, ఐటీ వంటి కీలకమైన శాఖలను 60, 70, 90 ఏండ్లవారికి కాకుండా 21 ఏండ్ల వారికే ఇవ్వాలనీ, తమకేం కావాలో వారికే తెలుసని అన్నారు. జెన్ జీ పోరాట పటిమను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రశంసించారు. వారు సాధించిన విజయాలను కాంగ్రెస్ పార్టీ ఖాతాలో రాసుకునే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. లాఠీలు, తూటాలకు తలవంచకుండా పోరాడి 56 అడుగుల ఛాతీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెడలు వంచి ధర్మేంద్ర ప్రధాన్‌తో వారు రాజీనామా చేయించాగలిగారని కొనియాడారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పోరాటం ముగిసిపోలేదన్నారు. పరీక్ష పేపర్ల లీక్‌తో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యమం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులపై బనాయించిన కేసులను సోమవారం లోపు ఎత్తేయకపోతే పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ, ఖర్గేల నాయకత్వంలో కాంగ్రెస్ పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, వల్లాల నవీన్ యాదవ్, శ్రీగణేష్, మల్ రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ నేత పల్లా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లను అంగీకరించిన కేంద్రం...

చేయడంతో పాటు, ఇతర డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు



ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రులు, సీజేపీ ప్రతినిధులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం... కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ లతో సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా మరో దఫా చర్చలు జరిపారు. చర్చలు ముగిసిన అనంతరం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లకు అంగీకరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్న సద్భావనతో నిరసనను తక్షణమే విరమిస్తున్నట్లు వారు తెలిపారు. తమ మద్దతుదారులంతా శాంతియుతంగా ఇళ్లకు తిరిగి వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి రాజీనామాతో పాటు, ప్రభుత్వం మరికొన్ని కీలక హామీలు ఇచ్చినట్లు సీజేపీ నేతలు వెల్లడించారు. నీట్ ఆందోళనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన పోలీసు కేసులను ఉపసంహరించుకుంటామని, భవిష్యత్తులో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, నీట్ వ్యవహారంలో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నిబంధనల ప్రకారం గరిష్ఠ పరిహారం అందజేస్తామని స్పష్టం చేసిందని వివరించారు. ఈ సందర్భంగా సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వం మా డిమాండ్లను అంగీకరించింది. కాబట్టి ఆందోళన చేస్తున్న వారందరూ తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని కోరుతున్నాం" అని అన్నారు. అశుతోష్ రంకా మాట్లాడుతూ, "36 రోజుల నిరసన తర్వాత ప్రభుత్వం దిగివచ్చింది. మా డిమాండ్లు తీవ్రమైనవి కావు, చాలా సాధారణమైనవి. ఇప్పుడు ప్రభుత్వం వాటిని ఆమోదించింది" అని పేర్కొన్నారు.

# ఆరోగ్య భద్రతే లక్ష్యంగా 'సంజీవని

మాతా–శిశు సంరక్షణ, 108, 104 సేవలు, ఈ–ఔషధి వంటి అన్ని వ్యవస్థలను ఒకే డిజిటల్ గొడుగు కిందికి తీసుకొస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్, రిమోట్ కేర్ వంటి సేవలను కూడా ఇందులో భాగం చేస్తామని తెలిపారు.

### సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట



ప్రజారోగ్యంతో పాటు సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం–2.0 వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల్లో సృష్టించిన గందరగోళాన్ని సరిదిద్దేందుకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో రీసర్వే చేపడుతున్నామని, వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి, రూ.1 లక్ష కోట్ల



పెట్టుబడులతో రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

### గత ప్రభుత్వంపై విమర్శలు.. సాగునీటిపై హామీ

గత ఐదేళ్లలో గొడ్డలి పార్టీ నేతలు ఒక్క ఎకరాకు అదనంగా నీరు ఇవ్వలేదని, ఒక్క పరిశ్రమ తేలేదని చంద్రబాబు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఖర్చు చేయని వారే ఇప్పుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వేదవతి ప్రాజెక్టును రూ.1,768 కోట్లతో పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు.

### ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్‌ను

సభ అనంతరం అదే వేదికపై నుంచి ముఖ్యమంత్రి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాను గత పాలకుల్లా పరదాలు కట్టుకుని, చెట్లు నరికించి సభలు పెట్టడం లేదని, ప్రజల మధ్యకు నేరుగా వస్తున్నానని అన్నారు. సీఎం అంటే సచివాలయంలో కూర్చునే చీఫ్ మినిస్టర్ మాత్రమే కాదని, ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్ అని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.197 కోట్ల చెక్కును సీఎం అందజేశారు.

# కేంద్ర మంత్రి పదవికి రాజీనామా..

దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజీ, విద్యావ్యవస్థలోని అవకతవకలపై విద్యార్థులు నుంచి వెల్లువెత్తుతున్న నిరసనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయన రాజీనామాకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన దేశ వ్యతిరేక శక్తులు ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా చేసుకుని గందరగోళం సృష్టించకుండా నిరోధించేందుకే తాను పదవి నుంచి వైదొలగినట్లు వెల్లడించారు. మే 3న జరిగిన నీట్–యూజీ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు అంగీకరించిన ఆయన, బాధ్యత వహించేందుకు తాను ఎన్నడూ వెనుకాడబోనని స్పష్టం చేశారు. "పరీక్ష మాఫియా కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి నష్టపోకూడదని, ఎవరికీ అన్యాయం జరగకూడదన్నదే నా సంకల్పం" అని పేర్కొన్నారు. గత పది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా కలిచివేశాయని, ఇది కేవలం వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని ఆయన వివరించారు.

## విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నాను: రాహుల్ గాంధీ

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. దేశంలో విద్యా వ్యవస్థను తిరిగి సరైన మార్గంలో పెట్టేందుకు ఈ పరిణామం ఒక పెద్ద అడుగు అని అభివర్ణించారు. వీధుల్లోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు పోరాడిన ప్రతి విద్యార్థికి, యువకుడికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని సోషల్ మీడియా వేదికగా సందేశాన్ని విడుదల చేశారు. విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నానని రాహుల్ వ్యాఖ్యానించారు. మంత్రి పదవి నుంచి ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకొన్నప్పటికీ, తమ ప్రధాన డిమాండ్లు ఇంకా నెరవేరలేదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులు, దేశ భవిష్యత్తును గౌరవిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన హింసకు, లాఠీఛార్జీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనే రెండు ముఖ్యమైన డిమాండ్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. బాధ్యులైన ప్రతీ ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టాల్సిందేనని ఉద్ఘాటించారు. ఈ ప్రభుత్వం చేతిలో అణచివేతకు గురైన రైతులు, కూలీలు, పేదలు, ఇతర వర్గాల ప్రజలందరూ తమ ఆత్మగౌరవం కోసం రాజ్యాంగబద్ధంగా నిలబడాల్సిన సమయం వచ్చిందని రాహుల్ పిలుపునిచ్చారు. అణచివేతకు భయపడకుండా ధైర్యంగా నిలబడటంలోనే అసలైన నిరసన బలం ఉందన్నారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించిన రాహుల్ గాంధీ, "ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని పేర్కొన్నారు.

## రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది: పొన్నం ప్రభాకర్

దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్మగ్లర్లతో చేతులు కలిపిన ఫారెస్ట్ అధికారి..

ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే వారు ఎవరైనా సరే, ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. స్మగ్లింగ్‌కు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఉన్నట్లు తేలితే మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు 'ఆపరేషన్ అరణ్య'ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని ఆయన తెలిపారు. కడప జిల్లా అవధూత కాశినాయన మండలంలో శనివారం రూ.1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటనపై ఆయన అటవీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లతో పాటు వారికి సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు పవన్ కల్యాణ్‌కు వివరించారు. శనివారం తెల్లవారుజామున వరికుంట్ల గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం, రాష్ట్ర ఇంటెలిజెన్స్ బృందానికి అందిన కచ్చితమైన సమాచారంతో వాహనాలను తనిఖీ చేశారు. ఇంటి సామాగ్రి ముసుగులో బొలెరో మ్యాక్స్ ట్రక్కులో దుంగలను తరలిస్తున్న హర్యానాకు చెందిన సన్నీ, రమేశ్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వారి నుంచి వాహనాన్ని, దుంగలను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా, జ్యోతి ఫారెస్ట్ బీట్‌లో పనిచేస్తున్న బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు ఈ ముఠాకు సహకరిస్తున్నట్లు తేలడంతో అతడిని కూడా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వెనుక బెంగళూరు, హర్యానా, కోల్‌కతా కేంద్రాలుగా పనిచేస్తున్న ప్రధాన సూత్రధారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రధాన సూత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడి పాత్రపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వెనుక విదేశీ శక్తుల కుట్ర: రాజా సింగ్

కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దురదృష్టకరమని, దీని వెనుక విదేశీ శక్తుల కుట్ర దాగి ఉందని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ వ్యాఖ్యానించారు. నీట్–యూజీ పరీక్షలో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవడంతో ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంపై శనివారం రాజా సింగ్ ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు చేస్తున్న వారి వెనుక విదేశీ హస్తం ఉందని రాజా సింగ్

ఆరోపించారు. గతంలో నేపాల్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు అనుసరించిన వ్యూహాలనే ఇక్కడ కూడా అమలు చేస్తున్నారని, యువతకు భారీగా నగదు చెల్లించి వివిధ రాష్ట్రాల నుంచి విమానాల్లో తరలించి మరీ నిరసనలు చేయిస్తున్నారని విమర్శించారు. భారత యువతను పావులుగా వాడుకుంటూ దేశంలో అశాంతిని రేకెత్తించేందుకు జరుగుతున్న తొలి ప్రయత్నం ఇదేనని ఆయన అభిప్రాయపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని రాజా సింగ్ గుర్తుచేశారు.

పేపర్ లీకేజీలు అనేవి అనేక రాష్ట్రాల్లో జరుగుతుంటాయని, దానికి కేవలం కేంద్ర మంత్రిని లేదా ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం సమంజసం కాదన్నారు. మంత్రి కార్యాలయంలో ఎంతో మంది అధికారులు విధుల్లో ఉంటారనే విషయాన్ని ఆయన ప్రస్తావించారు. యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని, తద్వారా ఒక పెద్ద సమస్యను నివారించారని రాజా సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం సంబరాలు చేసుకుంటున్న యువత వాస్తవాలను గ్రహించాలని, వారిని ఉసిగొల్పుతున్న విదేశీ శక్తులు భవిష్యత్తులో దేశానికి, వారికి తీవ్ర నష్టం చేకూరుస్తాయని హెచ్చరించారు. ఈ నిరసనలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీల అసలు రంగు త్వరలోనే బయటపడుతుందని విమర్శించారు. పదవికి రాజీనామా చేసినప్పటికీ, ధర్మేంద్ర ప్రధాన్ ప్రతి భారతీయుడి హృదయంలో ఉంటారని రాజా సింగ్ స్పష్టం చేశారు.

## యాజమాన్యాన్ని బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణలు.. నలుగురు యూట్యూబర్లు పోలీసుల అదుపులో

కడప, జూలై 25 (నంది పత్రిక ప్రతినిధి): కడపలోని ఓ ప్రైవేట్ ప్లే స్కూల్ యాజమాన్యాన్ని బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణలపై నలుగురు యూట్యూబర్లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, కడప తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ ప్లే స్కూల్‌కు ఈ నెల 23న వెళ్లిన నలుగురు యూట్యూబర్లు.. పాఠశాల సక్రమంగా నిర్వహించడం లేదని, ఆ విషయాన్ని సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని యాజమాన్యాన్ని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, విషయం బయటకు రాకుండా ఉండాలంటే ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తాలూకా సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## నీట్ లీకేజీకి బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

కడప, 24 జూలై 2026:లి నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నిరసనగా దేశవ్యాప్తంగా జరుగుతున్న బంద్ లో భాగంగా రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ – =ాఖ ఆధ్వర్యంలో పాత రిమ్స్




లోని హోమియోపతి హాస్పిటల్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఆర్ ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూలి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి. పేపర్ లీక్ తట్టుకోలేక దేశవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న 28 మంది విద్యార్థుల కుటుంబాలకు 2 కోట్ల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. ప్రధాని మోడీ చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించాలి. భవిష్యత్తులో జాతీయస్థాయి పరీక్షలు ఎటువంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలి.
ఢిల్లీలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ ను ఖండిస్తున్నాం. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి. "కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన గత 12 సంవత్సరాలలో 89 సార్లు జాతీయస్థాయి పరీక్షలు జరిగితే, 40 సార్లు పేపర్ లీక్ జరిగింది. ఇది కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం" అని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో =ాఖ ఆర్ఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్. నగర కార్యదర్శి రాఘవ. వంశీ. జస్వంత్. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## తొలి ఏకాదశి సందర్భంగా అన్నదానం చేసిన పత్తూరు గ్రామానికి చెందిన నల్లగొండు వీరయ్య కుటుంబం

ఖాజీపేట, జూలై 25: వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండలం పత్తూరు గ్రామానికి చెందిన నల్లగొండు వీరయ్య కుటుంబ సభ్యులు తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భూమాయపల్లి సమీపంలోని అమ్మ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు



ప్రేమతో భోజనాలు వడ్డించి, వారి ఆశీర్వాదాలు పొందారు. తొలి ఏకాదశి రోజున అన్నదానం చేయడం మహా పుణ్యకార్యంగా భావించి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు నల్లగొండు వీరయ్య కుటుంబం చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, సమాజంలో వృద్ధుల పట్ల ఇలాంటి సేవాభావం మరింత పెరగాలని ఆకాంక్షించారు. వృద్ధులు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండు వీరయ్య, రమేష్, వీరయ్య సతీమణి అమ్మని, నిగినేని బాల నాయుడు, కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ బాధితుడు శ్రీనును పరామర్శించిన పీస్ సేవా సంస్థ సభ్యులు

ఖాజీపేట, నంది పత్రిక ప్రతి నిది జూలై 25 వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన డయాలసిస్ బాధితుడు శ్రీనును పీస్ సేవా సంస్థ సభ్యులు శుక్రవారం సాయంత్రం నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీను ఆరోగ్య పరిస్థితిని అడిగి



తెలుసుకుని, ధైర్యం కోల్పోకుండా చికిత్స కొనసాగించాలని సూచించారు. అవసరమైన సమయంలో తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. పీస్ సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి వారికి మానసిక బలం చేకూర్చడం, అవసరమైన సమయంలో అండగా నిలవడం సంస్థ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పీస్ సేవా సంస్థ సభ్యులు సయ్యద్ మహబూబ్ బాషా (మదీనా బాషా), గౌస్ లాజం, హాజీ గౌస్,షాహిద్, మహబూబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.శ్రీను కుటుంబం కు ఒక నెలకు సరిపడు బియ్యం సరుకులు అందజేశారు.శ్రీను కుటుంబ సభ్యులు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్‌నినో ప్రభావం.. వర్షాభావంతో ఖాజీపేట మండల రైతుల్లో ఆందోళన

**☛దుక్కి దున్ని సిద్ధంగా ఉన్న పొలాలు.. ఆకాశం వైపు ఆశగా ఎదురుచూపులు**





ఖాజీపేట, జూలై 25 (నంది పత్రిక ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది రుతుపవనాలు బలహీనపడటంతో ఖాజీపేట మండలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు. దీంతో ఖరీఫ్ సాగుకు సిద్ధమైన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పొలాలను దుక్కి దున్ని, విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్న రైతులు వర్షాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

### ఎల్‌నినో అంటే ఏమిటి?

పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల నీటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా పెరగడం వల్ల ఏర్పడే వాతావరణ పరిస్థితినే ఎల్‌నినో అంటారు. దీని ప్రభావం ప్రపంచంలోని అనేక దేశాలపై ఉంటుంది. భారతదేశంలో ముఖ్యంగా నైరుతి రుతుపవనాలు బలహీనపడే అవకాశం ఉండటంతో వర్షపాతం తగ్గే పరిస్థితులు ఏర్పడతాయి.

### ఎల్‌నినో దుష్ప్రభావాలు

సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం. ఖరీఫ్ పంటల సాగు ఆలస్యమయ్యే పరిస్థితి. నేలలో తేమ తగ్గి విత్తనాల మొలక దెబ్బతినే ప్రమాదం. చెరువులు, కుంటలు, భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టే అవకాశం. పశువులకు మేత, తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం. రైతులపై అప్పుల భారం పెరిగి ఆర్థిక ఇబ్బందులు తలెత్తే అవకాశం. ఖాజీపేట మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఇప్పటికే పొలాలను సిద్ధం చేసినప్పటికీ వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు వేయలేక నిరీక్షిస్తున్నారు. మేఘాలు కనిపిస్తున్నప్పటికీ వర్షం కురవకపోవడంతో రైతుల్లో నిరాశ నెలకొంది. వర్షాలు మరింత ఆలస్యమైతే ఖరీఫ్ సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులు వాతావరణ సూచనలను గమనిస్తూ, తొందరపడి విత్తనాలు వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైతే రైతులకు విత్తనాలు, సాంకేతిక సలహాలు, ఆర్థిక సహాయ చర్యలు అందించాలని రైతులు కోరుతున్నారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. ఖాజీపేట మండలంలో త్వరగా మంచి వర్షాలు కురిసి రైతుల ఆశలు నెరవేరాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు.లిలి

## శ్రీ నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ పై సుమోటో గా కేసు నమోదు చేయాలి

**☛ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సిఐ వెంకటేశ్వరరావు ఫిర్యాదు**



బేతంచెర్ల జులై 25( నందిపత్రిక ). బేతంచర్ల పట్టణంలోని శ్రీ నారాయణ పాఠశాలలో ఈనెల 16వ తేదీన, అత్యంత క్రూరంగా, అమానవీయంగా విద్యార్థి చెయ్యిని బూటు కాలితో తొక్కి, విరగొట్టిన ప్రిన్సిపల్ సురేష్ బాబు పై తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్ చేయాలని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సమితుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా కోశాధికారి ఉదయ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మధు లు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రులు రక్తాన్ని చెమటగా మార్చి, కూలీపని చేసుకుని, మేము పడిన కష్టం మా పిల్లలు పడ కూడదని,వాళ్ళ శక్తికి మించి విద్యార్థి భవిష్యత్తు బాగుంటుందని శ్రీ నారాయణ ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తే, వాళ్ల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని,విద్యార్థులపై తన మానసిక ఆనందం కోసం, విద్యార్థులను అత్యంత మానవీయంగా, వాసివికంగా దాడిచేస్తూ,శారీరకంగా,మానసికంగా హింసిస్తూ,తన మానసిక ఆనందాన్ని పొందుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 16వ తేదీన ఎలాంటి తప్పు చేయకుండానే విద్యార్థిని తన బూటికాలితో అత్యంత పాశవీకంగా నరరూప రాక్షసుడు మాదిరిగా ప్రవర్తించి విద్యార్థి చేయి విరగొట్టడం జరిగిందని, దాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం విద్యార్థిని వారి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసి, ప్రలోభ పెట్టి, విద్యార్థితో తప్పుడు ఆరోపణలు చేపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడిపై స్పందించాల్సిన స్థానిక ఎంఈఓ సోమశేఖర్ లొంగిపోయి,ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ నారాయణ పాఠశాలలో భవిష్యత్తులో మరో విద్యార్థికి ఇలాంటి దాడులు, అన్యాయం జరగకుండా ఉంటుందా అని సూటిగా ప్రశ్నించారు. కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , ఎస్పీ, డీఈవో తక్షణమే స్పందించి, సుమోటోగా క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు శశి,సాయి,రాజా రమేష్,గణేష్, మధుమనోజ్,భాస్కర్,ఎల్ల కృష్ణ, విజయ్,గౌరీ ఉదయ్,దేవరాజు, శివ,హమ్మిద్, మహబూబ్,తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షలతోనే శిల్పా సేవాసమితి కార్యక్రమాలకు అడ్డంకులు:

### మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.





నంద్యాల సిటీ బ్యూరో జులై 25 ( నంది పత్రిక నంద్యాలలో కూటమి నేతలు కేవలం రాజకీయ కక్షలతోనే 'శిల్పా సేవా సమితి' నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. శిల్పా సేవా సమితి కార్యాలయంలో శిల్పా మహిళా సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 122 మంది మహిళా లబ్ధిదారులకు 22.10 లక్షల విలువైన రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.
ఈ సంధర్భంగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ....టెక్కే వ్యవసాయ మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ శిధిలావస్థలో ఉన్న షాపులను ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తీసుకుని, 1 కోటి రూపాయలు సొంత నిధులతో మరమ్మతులు చేపట్టి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. అక్కడ నిర్వహిస్తున్న శిల్పా సహకార సూపర్ మార్కెట్, శిల్పా మహిళా బ్యాంక్, నంది రైతు సహకార్ సేవా కార్యక్రమాలను దురుద్దేశంతోనే అడ్డుకుని షాపులను ఖాళీ చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా నంద్యాల పేద ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న శిల్పా కుటుంబంపై కక్ష సాధింపు చర్యలకు దిగడం వల్ల అంతిమంగా పేద ప్రజలకే నష్టం జరుగుతోందన్నారు. శిల్పా సహకార సూపర్ మార్కెట్‌లో పనిచేస్తున్న 40 మంది ఉద్యోగులను రోడ్డున పడేసి, ఇప్పుడు వారికి ఉద్యోగాలు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ కళ్యాణ మండపాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం వల్ల పేదలకు తీవ్ర భారం పడిందన్నారు. శిల్పా సేవా సమితి నిర్వహణలో 5వేలు మాత్రమే బాడుగ ఉండేదని, నేడు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత 1లక్షా,50వేలు చెల్లించాల్సి వస్తోందని, ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. నూనెపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు చెందిన అత్యంత విలువైన రెండు ఎకరాల స్థలాన్ని నెలకు కేవలం 83 రూపాయలకు లీజు చొప్పున 33 సంవత్సరాలకు జిల్లా పార్టీ కార్యాలయానికి అప్పనంగా కేటాయించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. స్వప్రయోజనాలు, పార్టీ అవసరాల కోసం రైతుల స్థలాన్ని కేటాయించడం సరైనది కాదన్నారు. ఖాళీ చేయించిన శిల్పా మహిళా సహకార్ బ్యాంక్‌ను త్వరలోనే పద్మావతి నగర్‌లో నూతనంగా ప్రారంభించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే వెల్లడించారు. చేతనైతే మంచి సేవా కార్యక్రమాలు చేయాలని, చేసేవారిని అడ్డుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార బ్యాంక్ మేనేజర్ హరిలీల, మహిళా ఖాతాదారులు మరియు శిల్పా సేవా సమితి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల మార్కెట్ యార్డ్ స్థలంలో టీడీపీ కార్యాలయ నిర్మాణం ఏంటి?

## తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము - మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

- నూనెపల్లె మార్కెట్ యార్డ్‌లో 2 ఎకరాల కేటాయింపుపై తీవ్ర అభ్యంతరం!
- ఎకరాకు నెలకు 83 రూపాయల చొప్పున 33 ఏళ్లకు 2 ఎకరాలు లీజుకివ్వడం దుర్మార్గం:
- ప్రభుత్వ స్థలాలను పార్టీలకు కట్టబెడితే ఊరుకోం.. రైతుల తరపున న్యాయపోరాటం చేస్తాం








నంద్యాల సిటీ బ్యూరో జులై 25 ( నంది పత్రిక ) "రైతుల సంక్షేమానికి కేటాయించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ స్థలంలో అధికార టీడీపీ పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను ప్రజా ప్రయోజనాలకు, రైతుల అభివృద్ధికి ఉపయోగించాలే తప్ప.. రాజకీయ పార్టీ స్వప్రయోజనాలాలకు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నంద్యాల నూనెపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు చెందిన స్థలాన్ని టీడీపీ కార్యాలయానికి కేటాయించడంపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్‌కు సంబంధించి మొత్తం 11 ఎకరాల స్థలం ఉండగా, అందులో 2 ఎకరాలను ఏటా ఎకరాకు కేవలం 83 రూపాయల చొప్పున 33 సంవత్సరాల సుదీర్ఘ లీజుకు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు భవిష్యత్తులో రైతుల అవసరాలు, మార్కెట్ విస్తరణ, మౌలిక వసతుల కల్పనకు ఈ స్థలం ఎంతగానో ఉపయోగపడుతుందని.. అలాంటి విలువైన స్థలాన్ని ఒక రాజకీయ పార్టీకి కట్టబెట్టడం ఏంటని ఆయన నిలదీశారు. తమకు పార్టీ కార్యాలయాల ఏర్పాటుపై ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వ స్థలాల్లో వాటిని ఏర్పాటు చేయడాన్ని మాత్రమే తీవ్రంగా నిరసిస్తున్నామని స్పష్టం చేశారు.కూటమి నాయకులు ఇప్పటికైనా పునరాలోచించి, ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం, వారి సంక్షేమం కోసం తమ వంతుగా న్యాయపోరాటం చేస్తామని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హెచ్చరించారు.

# సేవకు చిరునామాగా నిలిచిన ఖాజీపేట..

## గౌస్‌కు జాతీయ గుర్తింపు..

ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి జూలై 25 ఖాజీపేట, వైఎస్సార్ కడప జిల్లా: ఖాజీపేట



మండలానికి చెందిన ఫ్రెండ్స్ సేవా సంస్థ ప్రతినిధి, సూక్ష్మ కళాకారుల కవి షేక్ హాజీ గౌస్ అందిస్తున్న మానవతా సేవలకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు లభించింది. ఆయనను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సన్మానించింది. షేక్ హాజీ గౌస్ చిన్న మెడికల్ షాప్ నిర్వహిస్తూ, అందులో వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని హుండీలో దాచుకుని ప్రతి నెల ఆ నిధిని నిరుపేదలు, అవసరమైన కుటుంబాలకు సహాయంగా అందిస్తున్నారు. నిరంతరంగా కొనసాగిస్తున్న ఈ సేవా కార్యక్రమాలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను అభినందిస్తూ సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సామాజిక సేవ కార్యకర్త వీర నరేష్, గ్రంథాలయ అధికారి హరికృష్ణ, పురుషోత్తం పాల్గొని షేక్ హాజీ గౌస్ సేవలను ప్రశంసించారు. సమాజంలో మరింత మంది సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

# రవాణాకు డిజిటల్ బాట..!



నంద్యాల సిటీ బ్యూరో జులై 25 ( నంది పత్రిక ) రాష్ట్రంలోని రవాణా రంగాన్ని పూర్తిస్థాయిలో డిజిటలీకరించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు (ఏపీఎంబీ), యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫాం (యూఎల్ఐపీ) సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన 'ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్' యాప్‌లో జిల్లాలోని లారీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు, ఫ్లీట్ ఓనర్లు, రవాణా సంస్థలన్నీ నమోదు చేసుకోవాలని జిల్లా రవాణా అధికారి జి.వి. శివారెడ్డి కోరారు. ఈ యాప్ ద్వారా రవాణాదారుల వివరాలు ప్రభుత్వ ఆధారిత డిజిటల్ లాజిస్టిక్స్ వ్యవస్థలో నమోదవుతాయని తెలిపారు. దీంతో భవిష్యత్తులో డిజిటల్ సేవలు, వేగవంతమైన ధృవీకరణ, తక్కువ పేపర్‌వర్క్, సులభమైన సమాచార మార్పిడి, కొత్త వ్యాపార అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జాతీయ లాజిస్టిక్స్ విధానం, యూఎల్ఐపీ లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించిన ఈ వేదిక రవాణా రంగంలో పారదర్శకత, వేగం, సమర్థతను పెంచేందుకు దోహదపడుతుందని వివరించారు. జిల్లాలోని అన్ని రవాణాదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వెంటనే ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ యాప్‌లో నమోదు చేసుకోవాలని డీటీఓ విజ్ఞప్తి చేశారు.

# హార్టికల్చర్ డ్రైవ్ ద్వారా కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం



బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 25 : బండి ఆత్మకూరులో ఉద్యానవన పెంపక ఉద్యమం ( హార్టికల్చర్ డ్రైవ్ ) ద్వారా శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజుగార్, ఆ జీవికా మిషన్ ( వి బి జి రామ్ జి ) అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ వసుధా రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో గాయత్రి, గ్రామానికి సమీపంలో ఉన్న మద్దిలేరు వాగు వద్ద కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీవో వసుధ రెడ్డి మాట్లాడుతూ, బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే రైతుకు ఐదు ఎకరాల పొలంలో కొబ్బరి మొక్కలను నాటేందుకు మంజూరు లభించిందని అన్నారు.ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు పలసాయాన్ని ఇచ్చే మొక్కలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మొక్కలు ఉచితంగా ఇవ్వటంతో పాటు వాటికి సంబంధించి న ఎరువులు, నిర్వాణ ఖర్చులను ప్రభుత్వమే రెండువేల పాటు భరిస్తుందని అన్నారు. హార్టికల్చర్ ద్వారా మ్యాచివ్ డ్రైవ్ ద్వారా రైతుల పొలాల్లో మొక్కలు నాటియడం జరుగుతుందని అన్నారు. రైతులు మొక్కలు తెచ్చుకొని పక్షంలో ప్రత్యేకంగా కడియం ప్రాంతం నుండి తెప్పించడం జరుగుతుందని చెప్పారు. భూమిని పచ్చగా మార్చడం పర్యావరణాన్ని కాపాడటం, పచ్చదనాన్ని పెంచడానికి, పండ మొక్కలను నాటడానికి ఉత్పాదకతను మెరుగుపరచడానికి ఉద్యానవన శాఖ ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులు తమ పొలాల్లో ఫలసాయాన్ని ఇచ్చే మొక్కలను నాటుకునేందుకు ముందుకు వస్తే, మంజూరు కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,ఈసీ లతోపాటు రైతులు, వేతనదారులు పాల్గొన్నారు.

---

# వైఎస్ఆర్ కడప జిల్లాలో పంటల

## బీమా నమోదు గడువు పొడిగింపు..!

కడప, బ్యూరో చీఫ్ జూలై 25 నంది పత్రిక : జిల్లాలో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్) కింద వేరుశెనగ, పత్తి, బత్తాయి, అరటి పంటలకు బీమా నమోదు గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పొడిగింపు రుణగ్రహీత (లోనీ), రుణేతర (నాన్–లోనీ) రైతులందరికీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్‌సీఐపీ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న పంటల బీమా నమోదును రైతులు తప్పనిసరిగా జూలై 31లోపు పూర్తి చేయాలని ఆయన సూచించారు. గడువు ముగిసిన తర్వాత బీమా నమోదు చేసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. జూలై 31లోపు నమోదు పూర్తి చేసుకున్న రైతులకు ఆగస్టు 1 నుంచి పంట బీమా రక్షణ అమలులోకి వస్తుందని వెల్లడించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు నష్టం వాటిల్లిన సమయంలో బీమా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్న సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లాలోని అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువు ముగిసేలోపు పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థి, యువజన, కార్మిక, ప్రజా పోరాటాలే దేశానికి దిక్సూచి

### -విద్యార్థి, యువజనుల పోరాటం ప్రజాస్వామ్య విజయం



నంద్యాల ప్రతినిధి. జూలై 25. (నంది పత్రిక ):దేశవ్యాప్తంగా 'నీట్' పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థి, యువజన పోరాటాల మహత్తర ప్రజాస్వామ్య విజయమని, విద్యార్థి, యువజన, కార్మిక, ప్రజా పోరాటాలే దేశానికి దిక్సూచి అని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగా నాయుడు, సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్ పేర్కొన్నారు. శనివారం వారు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ, కేంద్ర ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన పోరాటానికి ప్రముఖ సామాజికవేత్త సోనం వాంగ్చుక్ ఆమరణ నిరాహార దీక్షతో మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఇంటర్నెట్ బంద్ చేసి, ఆకలితో వర్షంలో అలమటించేలా చేసినా, లాఠీచార్జీలు, టియర్ గ్యాస్‌ను ఎదుర్కొని విద్యార్థులు 'చలో పార్లమెంట్'ను విజయవంతం చేశారని కొనియాడారు. విద్యార్థుల పోరుకు ప్రతిపక్షాలు మద్దతుగా నిలవడంతో పార్లమెంట్ స్తంభించిందని, దేశవ్యాప్త ఆగ్రహానికి తలవంచి ప్రధాని మోడీ విద్యాశాఖ మంత్రి చేత రాజీనామా చేయించక తప్పలేదని తెలిపారు. ఈ ఉద్యమానికి మహిళలు, ప్రజాస్వామ్యవాదులు, న్యాయవాదులు, వ్యాపారులు, సిజెపి అభిషేక్ దీప్కేతో పాటు అన్ని వర్గాల నుంచి అపారమైన మద్దతు లభించిందన్నారు. దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం కావడం ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసే వరకు, మరణించిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించే వరకు పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు. పెరిగిపోతున్న నిరుద్యోగం, పేదరికం, ఉద్యోగ భద్రత లేకపోవడంపై పోరు కొనసాగుతుందన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ భృతి, ఉద్యోగ హామీలను తక్షణమే నెరవేర్చాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వానికి పట్టిన గతే రాష్ట్ర ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.

# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో

## విద్యార్థులకు సాంకేతిక సదస్సు




నంద్యాల ప్రతినిధి. జూలై 25. (నంది పత్రిక ):శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్), నంద్యాల లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్ ) విభాగానికి చెందిన ద్వితీయ,తృతీయ సంవత్సరం విద్యార్థులకు యువర్ ఫస్ట్ స్టెప్ ఇంటో ది ఫ్యూచర్ ఆఫ్ ఆటోమేషన్" అనే అంశంపై సాంకేతిక సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బౌండరీ లెస్స సంస్థలో జూనియర్ అర్పిఎ డెవలపర్ అయినటువంటి దీపక్ శ్రీరామ్ ముఖ్య వక్తగా పాల్గొని యూఐ పత్ రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ యొక్క ఆధునిక అంశాలు పరిశ్రమలో ఆటోమేషన్ వినియోగం,వర్క్ లో



ఆటోమేషన్ మరియు కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు,అలాగే పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రాక్టికల్ లర్నింగ్ మరియు సర్టిఫికేషన్లపై దృష్టి పెట్టాలని సూచించారు.డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎన్ రమాదేవి మాట్లాడుతూ పరిశ్రమ నిపుణుల ద్వారా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని వక్తతో పరస్పర చర్చలు జరిపి ఆటోమేషన్ రంగంలో ఉన్న అవకాశాలపై విలువైన సమాచారం పొందారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా చరణ్ వ్యవహరించడం జరిగింది.

# ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియ పూర్తి

**వివరాలు వెల్లడించిన నంద్యాల అర్బన్ తహసీల్దార్ శ్రీనివాసులు**

నంద్యాల సిటీ బ్యూరో జూలై 25 ( నంది పత్రిక ) భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ--2026 కార్యక్రమం నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో జూలై 24తో విజయవంతంగా పూర్తయిందని నంద్యాల అర్బన్ తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. జూన్ 15 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరిని ప్రత్యక్షంగా కలుసుకుని వివరాలను సేకరించి, ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా వాటిని నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,76,813 మంది ఓటర్లు ఉండగా, వారందరికీ గణన పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అందులో 2,24,506 పత్రాల వివరాలను నమోదు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పరిశీలనలో 10,489 మంది మరణించిన ఓటర్లు, 23,301 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లు, 10,196 మంది గృహ సందర్శన సమయంలో అందుబాటులో లేని లేదా గైర్హాజరైన ఓటర్లు, 8,321 మంది ఇప్పటికే ఇతర నియోజకవర్గాల్లో ఓటర్లుగా నమోదైన వారు



గుర్తించినట్లు తెలిపారు. ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందించే లక్ష్యంతో ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం తదుపరి ఆదేశాల మేరకు అవసరమైన చర్యలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# అంధుల విద్యార్థులకు అన్నదానం





నంద్యాల ప్రతినిధి. జూలై 25. (నంది పత్రిక ):భాను స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు లయన్ ధనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో మిడుతూరి నాగయ్య వర్ధంతి సందర్భంగా సెయింట్ లూక్స్ అంధుల విద్యార్థిని విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం మరియు వస్త్ర దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దాసీ కనకరాజు, మున్ని, సునీత, వీరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం 185 సేవా కార్యక్రమం . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జక్కం శైలజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు సుమ, మున్నీ, దెబోర,చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటి స్వామిదేవస్థానంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు.



బేతంచెర్ల జూలై 25 (నందిపత్రిక ) బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలోగల ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రమైన శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు తొలి ఏకాదశి పండుగ సందర్భంగా దేవాలయం భక్తులతో కిట కిట లాడింది. పలు జిల్లాలనుండి తరలివచ్చిన భక్తులు తెల్లవారుజామున ఆలయ పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి, అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి ఘనంగా నిర్వహించారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులకు ఎలాంటి అసౌఖర్యం కలగకుండా ఉప కమిషనర్, శ్రీ మద్దులేటి స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం.రామాంజనేయులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే బేతంచెర్ల పట్టణం మరియు మండలంలోని అన్ని గ్రామాల ఆలయాల్లో కూడా తొలి ఏకాదశి వేడుకలు భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, దుర్గాపేట లోని సిద్ధప్ప గుడి,తదితర శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి హరి నామ సంకీర్తనలతో రోజంతా గడిపారు. ఈ పవిత్ర కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు వేలాది మంది భక్తులు పాల్గొని, స్వామి వారి దర్శన భాగ్యాన్ని పొందారు. శ్రీ మద్దులేటి స్వామి ఆలయంలో పోలీసు వారు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.





# వైసీపీ నాయకుడుని పరామర్శించిన బుగ్గన అర్జున్ రెడ్డి

బేతంచెర్ల జూలై 25 (నంది పత్రిక ) బేతంచెర్ల పట్టణంలోని ధరణి కాలనీకి చెందిన వైసిపి నాయకులు మణి వర్ధన్ రెడ్డిని,మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి తనయుడు బుగ్గన



అర్జున్ రెడ్డి శనివారంనాడు పరామర్శించారు. మణి వర్ధన్ రెడ్డి గత రెండు నెలల క్రితం, రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ కోల్కొని ఇంటికి వచ్చారు . ఈ సమాచారం తెలుసుకున్న బుగ్గన అర్జున్ రెడ్డి మణి వర్ధన్ రెడ్డి ఇంటి దగ్గరికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అధైర్య పడవద్దని వైద్య సహాయం అవసరమైతే తనను సంప్రదించాలని బుగ్గన అర్జున్ రెడ్డి అన్నారు. అర్జున్ రెడ్డి తో పాటు బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, మనుమోహన్ రెడ్డి, కౌన్సిలర్లు చింత నాగిరెడ్డి, ఇబ్రహీం,ఖాజా,వైసీపీ నాయకులు, డాక్టర్ నూర్ అహ్మద్,గౌరి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు కలరు.

# ఎంపీ, ఎమ్మెల్యేల పోటీ వయసును 21 ఏళ్లకు తగ్గించాలి: సీఎం రేవంత్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి । జులై 25 । హైదరాబాద్‌లో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా న్యూస్ నెట్‌వర్క్ కథనం ప్రకారం ప్రస్తుతం 25 ఏళ్లుగా ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేల ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశంపై ఆగస్టు మొదటి వారంలో తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపనున్నట్లు తెలిపారు. అలాగే మాజీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కాంగ్రెస్ విజయంగా కాకుండా దేశ యువత సాధించిన విజయంగా భావిస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు.

# హైదరాబాద్ సెక్షన్ నుంచి శాంతిరామ్ ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యంకు విశిష్ట సత్కారం

నంద్యాల ప్రతినిధి. జూలై 25. (నంది పత్రిక



):శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి), నంద్యాల ప్రిన్సిపాల్ డా. మాకం వెంకట సుబ్రహ్మణ్యం (ఐ--ట్రిపుల్--ఈ) లో గత 25 సంవత్సరాలుగా అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఐ--ట్రిపుల్--ఈ హైద్రాబాద్ సెక్షన్ల కోమ్సోక్ చాప్టర్ అండ్ వాలంటీర్ మీట్ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్ అప్రీసియేషన్ సర్టిఫికెట్ అందుకొని అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐ--ట్రిపుల్--ఈ కమ్యూనికేషన్స్ సొసైటీ (కంసాక్) హైదరాబాద్ చాప్టర్ మరియు (ఐ--ట్రిపుల్--ఈ) హైదరాబాద్ సెక్షన్ సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ప్రదానం చేశాయి. ఈ అవార్డును ఐ--ట్రిపుల్--ఈ సర్టిఫికెట్ హైదరాబాద్ సెక్షన్ చైర్ ఎం.జి.పి.ఎల్. నారాయణ, ఐ--ట్రిపుల్--ఈ కమ్యూనికేషన్స్ సొసైటీ హైదరాబాద్ సెక్షన్ చైర్ డా. వి. జయప్రకాశన్, ఐ--ట్రిపుల్--ఈ హైదరాబాద్ సెక్షన్ సెక్రెటరీ ఎన్. వెంకటేష్, ఐ--ట్రిపుల్--ఈ హైదరాబాద్ సెక్షన్ వైస్ చైర్ బాలా ప్రసాద్ పెద్దిగారి, ఐ--ట్రిపుల్--ఈ హైదరాబాద్ సెక్షన్ స్టూడెంట్ ఆక్టివిటీ కమిటీ చైర్ డా. వై. పద్మ సాయి తదితర

ప్రముఖులు డా. ఎం.వి. సుబ్రహ్మణ్యంకి అందజేసి అభినందించారు. డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ఐ--ట్రిపుల్--ఈ లో సీనియర్ వాలంటీర్‌గా రెండు దశాబ్దాలకు పైగా అంకితభావంతో సేవలందిస్తూ, సాంకేతిక విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధానం, అధ్యాపకులు మరియు విద్యార్థుల్లో వృత్తిపరమైన నైపుణ్యాల అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఐ--ట్రిపుల్--ఈ కార్యకలాపాల విస్తరణలో ఆయన అందించిన నాయకత్వం, మార్గదర్శకత్వం మరియు సేవలు విశేష ప్రశంసలు పొందాయి. అలాగే ఆయన నాయకత్వంలో శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల ఐ--ట్రిపుల్--ఈ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక సాంకేతిక సదస్సులు, వర్క్‌షాప్‌లు, విద్యార్థి చాప్టర్ కార్యకలాపాలు, పరిశోధన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడం, వినూత్న ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వడం,

అంతర్జాతీయ వేదికలపై కళాశాల ప్రతిష్ఠను చాటడం వంటి అంశాల్లో ఆయన సేవలు ప్రశంసనీయమని కార్యక్రమంలో పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా శాంతిరామ్ విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డా. ఎం. శాంతిరాముడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఇంజి. ఎం. శివరామ్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యంకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పరిశోధన, అభివృద్ధి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ రంగాల్లో ఆయన నిరంతర కృషి, విద్యా ప్రమాణాల పెంపు కోసం అందిస్తున్న విశేష సేవలను వారు ప్రశంసిస్తూ, ఈ అరుదైన గౌరవం శాంతిరామ్ విద్యాసంస్థలకు గర్వకారణమని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు కూడా డా. ఎం.వి. సుబ్రహ్మణ్యంకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు లభించిన ఈ విశిష్ట సత్కారం శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, యువ అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

# ఘనంగా అత్యాధునిక వసతులతో మేఘన స్టడీ హాల్ ప్రారంభం

నంద్యాల ప్రతినిధి. జూలై 25. (నంది పత్రిక



):నంద్యాల పట్టణం,పరిసర ప్రాంతాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులకు కోసం అత్యాధునిక వసతులతో మేఘన స్టడీ హాల్ ను మేఘన కోచింగ్ సెంటర్ వారు అందుబాటు లోకి తెచ్చారు. నంద్యాల పట్టణం లో టిటిడి రోడ్ నందుగల ( జగన్ ఉ నెరవాటి హాస్పిటల్ దగ్గర) నూతనంగా ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్ ను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి చేతిలో మీదుగా ఈ నూతన మేఘన స్టడీ హాల్ ను ప్రారంభించారు. ఓపెనింగ్ చేసిన తర్వాత కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అయినటువంటి జయసింహా రెడ్డి స్టడీ హాల్ గురించి మాట్లాడుతూ అత్యాధునిక ప్రమాణాలతో స్టడీ హాల్ ప్రారంభించడం జరిగింది. స్టడీ హాల్లో నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులకు ఉదయం నాలుగు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు చదువుకోవడానికి వీలుగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా, క్యాబిన్ అండ్ ఇందివిద్యువల్ లాకర్ మినరల్ వాటర్, వైఫై, న్యూస్ పేపర్స్ విద్యార్థులకు అందుబాటులో ఉంచామని అన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ గ్రూప్స్, డిఎస్ సి ,పోలీస్ కానిస్టేబుల్ , ఎస్ ఐ , అర్ అర్ బి , ఎస్ ఎస్ సి , బ్యాంకింగ్ వంటి కాంపిటేటివ్ మరియు జే ఈ ఈ నీట్, ఎమ్సెట్,వంటి ఎంట్రన్స్ లకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఇంటి దగ్గర సరైన వసతులు లేక సరైన చదువుకోవడానికి పరిస్థితి లేని వాళ్లకు ఈ స్టడీ హాలు ఎంతగానో ఉపయోగపడుతుందని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి స్టడీ హాల్ గురించి తెలపడం జరిగింది

.చదువుకునే విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలపడం జరిగింది. కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయసింహ రెడ్డి మాట్లాడుతూ స్టడీ హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ,అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు స్టడీ హాల్ ని ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేశారు.

# శిల్పా రవికి బహిరంగ సవాల్ విసిరిన మంత్రి ఫరూక్

- మార్కెట్ ధర చెల్లిస్తే రాజ్ థియేటర్, పాత మెడినోవా కాంప్లెక్స్ దుకాణాలు ఖాళీ చేయించి ఇస్తా..
- నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే రైతు నగర్ స్థలంలో ఉచితంగా దుకాణాలు కట్టి ఇవ్వాలి



నంద్యాల సిటీ బ్యూరో జులై 25 ( నంది పత్రిక ) రాజకీయాల్లో హుందాతనాన్ని విస్మరించి, వ్యక్తిగత లాభాల కోసం వైఎస్సార్సీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి (శిల్పా రవి) రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం నంద్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ శిల్పా రవి చేస్తున్న విమర్శలపై ఘాటుగా స్పందించడమే కాకుండా ఆయనకు వరుసగా బంపర్ ఆఫర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ శిల్పా రవి రాజకీయాలు హుందాగా చెయ్యి అని హితవు పలికారు. రాజకీయాల్లో ఉండి ఎవరైనా రాజ్ థియేటర్ ఇవ్వాలని అడుగుతారా అని ప్రశ్నించారు. ఒకవేళ అంతగా కావాలంటే రాజ్ థియేటర్ లోని అన్ని దుకాణాలను ఖాళీ చేయించి ఇస్తానని, శిల్పా రవి వాటిని తీసుకుంటావా అంటూ బహిరంగ సవాల్ విసిరారు. రాజకీయ విమర్శలు చేసే ముందు ప్రజలు, కార్యకర్తలు ఏమనుకుంటారో అనే కనీస జ్ఞానం లేదా అని మంత్రి ప్రశ్నించారు. “నా ఇంటిపైన కూడా ఖాళీ స్థలం ఉంది. ప్రస్తుతం నంద్యాలలో నాకు ఇద్దరు కొడుకులు ఉన్నారు, నువ్వు కూడా వస్తే నిన్ను నా మూడో కొడుకులా భావించి ఆదరిస్తాను” అని అన్నారు . గతంలో 2014 ఎన్నికల్లో శిల్పా రవి తండ్రి ఓడిపోవడానికి ఇలాంటి మాటలే కారణమని, ఆ సంగతి అందరికీ తెలుసని, ఆ తప్పును మరోసారి రిపీట్ చేయవద్దని హెచ్చరించారు. శిల్పా సహకార్ పోవడంతోనే ఉనికి కోసం ఇలాంటి విమర్శలు చేస్తున్నారని సరికాదన్నారు. మార్కెట్ యార్డ్ దుకాణాల వేలం మరియు అద్దెలపై మాట్లాడుతూ మార్కెట్ లో పేద కూరగాయల, పండ్ల వ్యాపారులు వేలకు వేలు బాడుగలు చెల్లిస్తుంటే, వ్యవసాయ మార్కెట్ లో ఒక్కొక్క గదికి కేవలం 2500 రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా ధర పెంచకుండా, తక్కువ ధరకే ఆ గదులను కొట్టేయాలని చూసిన శిల్పా రవి పప్పులు ఉడకకపోవడంతోనే ఇప్పుడు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. మార్కెట్ యార్డ్ దుకాణాల ద్వారా వచ్చే అదనపు సొమ్ము ప్రభుత్వ ఖజానాకు చేరుతుందే తప్ప, తన ఇంటికి రాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

### శిల్పా రవికి మంత్రి ఫరూక్ బంపర్ ఆఫర్లు

శిల్పా రవి సిద్ధంగా ఉంటే రాజ్ థియేటర్ ఇవ్వడానికి తాను ఎప్పుడైనా సిద్ధమని, ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరలు చెల్లిస్తే అక్కడ ఉన్న దుకాణాలన్నీ ఖాళీ చేయించి ఇస్తానని మంత్రి ఫరూక్ తెలిపారు . అలాగే పాత మెడినోవా కాంప్లెక్స్ లో సైతం దుకాణాలు కావాలంటే, ప్రస్తుతం అక్కడ ఉన్న వారందరినీ ఖాళీ చేయించి ఇస్తానని, వారు ఇచ్చే బాడుగ శిల్పా రవి చెల్లిస్తే సరిపోతుందని మరో బంపర్ ఆఫర్ ఇచ్చారు. తక్కువ ధరకు ప్రభుత్వ ఆస్తులను తీసుకొని ఏదో సేవ చేస్తున్నట్లు నటించడం కాదని, ప్రజలపై నిజంగా ప్రేమ ఉంటే రైతు నగర్ లో ఉన్న మీ సొంత స్థలంలో దుకాణాలు కట్టించి పేదలకు ఉచితంగా ఇచ్చి సేవ చేయాలని శిల్పా రవికి హితవు పలికారు. రాజకీయాల్లో అవగాహన లేకుండా ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడితే నష్టం నాకు కాదు, నీకే చెడ్డ పేరు వస్తుందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు

# యాలూరులో వైఎస్సార్‌సీపీకి భారీ షాక్

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో టీడీపిలో చేరిన కైపా శివరామిరెడ్డి వర్గం

నంద్యాల సిటీ బ్యూరో జులై 25 ( నంది పత్రిక )నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యాలూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ల సమీప బంధువులైన ప్రముఖ వైసిపి నాయకులు కైపా శివరామిరెడ్డి, తిమ్మారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, శేషిరెడ్డిలతో పాటు యాలూరు గ్రామానికి చెందిన బలమైన వర్గానికి చెందిన సుమారు 150 మంది నాయకులు, కార్యకర్తలు వైసిపిని వీడారు. వీరందరూ నంద్యాల మంత్రి గారి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) లో చేరారు . మంత్రి ఫరూక్ వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

**అభివృద్ధిని చూసే టీడీపీలో చేరాం: కైపా శివరామిరెడ్డి**

టీడీపీ పార్టీలో చేరిన అనంతరం కైపా శివరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేపడుతున్న సేవా, అభివృద్ధి పనులకు ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు . మంత్రి ఫరూక్ లాంటి మితభాషి, సౌమ్యుడైన నాయకుడి ఆధ్వర్యంలో పనిచేయడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు వ్యక్తిగతంగా విమర్శలు చేసినప్పటికీ, ఎన్నడూ సంయమనం కోల్పోకుండా, ప్రతివిమర్శలు చేయని ఉత్తమ సంస్కృతి కలిగిన నాయకుడు ఫరూక్ అని కొనియాడారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి తమ శ్రేణులతో కలిసి అంకితభావంతో కృషి చేస్తామని వారు తెలిపారు .ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ యాలూరు గ్రామం నుండి ఇంత పెద్ద సంఖ్యలో వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరడం అత్యంత సంతోషకరమని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తెలుగుదేశం పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని . నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మేము అహర్నిశలు కృషి చేస్తున్నాం అన్నారు . క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ మార్పును, అభివృద్ధిని చూసే ఈ రోజు వైసిపికి చెందిన బలమైన వర్గం, ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రుల సమీప బంధువులైన కైపా శివరామిరెడ్డి గారు మరియు వారి అనుచరులు టిడిపిలో చేరారని తెలిపారు . వీరి రాకతో గోస్పాడు మండలంలో పసుపు జెండా మరింత బలోపేతం అయిందని అన్నారు







. విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, వ్యక్తిగత విమర్శలకు దిగినా... మా సమాధానం కేవలం 'అభివృద్ధి' మాత్రమే అని అన్నారు. రాజకీయాల్లో



విలువలతో కూడిన విమర్శలు ఉండాలి తప్ప, వ్యక్తిగత దూషణలు సరికాదని . ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీం, వారి ఆశీస్సులతో నంద్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం అన్నారు . పార్టీ నమ్ముకుని వచ్చిన ప్రతి కార్యకర్తను, నాయకుడిని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటాం" అని మంత్రి ఫరూక్ తెలిపారు . రాబోయే రోజుల్లో యాలూరు గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు

**టీడీపీలో చేరిన ప్రముఖులు:**

వైసిపిని వీడి టీడీపీలో చేరిన వారిలో కైపా శివరామి రెడ్డి, బెక్కం శేషిరెడ్డి, కైపా జగన్ మోహన్ రెడ్డి, కైపా తిమ్మారెడ్డి, మంచాల రవి, వడ్డే రమణయ్య, వడ్డే బలన్నా, గొల్ల సుబ్బారాయుడు, పోగుల శేఖర్ రెడ్డి, శిల్పా మధుసూదన్ రెడ్డి, కైపా వెంకటేశ్వర రెడ్డి, ఫణి, అనకాల రాము, అనకాల సుబ్బారెడ్డి, తలారి వేణుగోపాల్, మునగాల గోపాల్ రెడ్డి, ఆరవ వెంకట్రాముడు, దివాకర్, కైపా శంకర్ రెడ్డి, గొల్ల పుల్లయ్య, కైపా రామేశ్వర రెడ్డి, మౌలాలి, బోయ జాఫర్, అబ్రహాం, ఈశ్వర రెడ్డి, బెక్కెం శ్రీనివాసరెడ్డి తో పాటు యాలూరు గ్రామానికి చెందిన మరో 150 మంది ముఖ్య నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన ఎన్ఎండి ఫిరోజ్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, ప్రముఖ న్యాయవాది, మార్ఫ్ డైరెక్టర్ తులసి రెడ్డి, శిరిడి సాయిబాబా దేవస్థానం చైర్మన్ బలుస అరవింద ప్రసాద్ మరియు ఇతర టీడీపీ ముఖ్య నేతలు, పెద్దలు పాల్గొన్నారు.

# నంద్యాల మార్కెట్ యార్డు పరిరక్షణ కోసం మహాసత్యాగ్రహ దీక్ష

**● అర్. ఏ. అర్ .ఎస్ .నూనెపల్లె మార్కెట్ యార్డు పరిరక్షణకు నంద్యాలలో 'మహాసత్యాగ్రహం'.. హోరెత్తిన ఐక్య పోరాటం ● రైతుల భూముల్లో రాజకీయాలా? నంద్యాలలో భగ్గుమన్న ప్రజా సంఘాలు ● నంద్యాల మార్కెట్ యార్డ్ కాపాడుకుందాం: రైతన్నల పోరుబాట! ● రాజకీయ ఆకలికి రైతుల భూములు బలికావాల్సిందేనా?● అఖిలపక్ష ఐక్యవేదిక నిలదీత ● ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుంది: అఖిలపక్ష ఐక్యవేదిక**





నంద్యాల సిటీ బ్యూరో జులై 25 ( నంది పత్రిక ) అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నంద్యాల మార్కెట్ యార్డు వద్ద నూనెపల్లె మార్కెట్ యార్డు పరిరక్షణ మరియు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిరక్షణ కోసం మహాసత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, సామాజిక సంస్థల ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు సత్యాగ్రహ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డు రైతులకు అత్యంత కీలకమైన ఆస్తి అని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి, బ్యాంకుల నుండి పంట రుణాలు పొందడానికి, సరైన ధర వచ్చే వరకు ఉత్పత్తులను భద్రపరచడానికి మార్కెట్ యార్డులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మార్కెట్ యార్డుల ద్వారా వసూలయ్యే సెస్సుతో పంట పొలాలకు రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాల్సి ఉండగా, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం దెబ్బతింటే ఆహార ఉత్పత్తి తగ్గిపోతుందని, దాని ప్రభావం చివరకు ప్రజలందరిపై పడుతుందని హెచ్చరించారు. అందువల్ల వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుండి తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని తరలించి పరిశోధనా కేంద్రాన్ని పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకుంటామని ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇచ్చిన హామీని గుర్తు చేశారు. అలాగే రాయలసీమకు అన్యాయం జరిగితే పోరాడతామని ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవడం లేదని విమర్శించారు. ప్రజల ఆస్తులను రాజకీయ లేదా వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగిస్తున్నారనే భావన ప్రజల్లో ఏర్పడుతోందని పేర్కొంటూ, రైతుల కోసం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డును రైతుల కోసమే పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని వెంటనే తరలించాలని ప్రభుత్వాన్ని దశరథరామిరెడ్డి కోరారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ, నంద్యాల మార్కెట్ యార్డులో రైతులకు చెందిన రెండు ఎకరాల భూమిని రాజకీయ పార్టీ కార్యాలయానికి కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రైతుల ఆస్తులను రాజకీయ అవసరాలకు కాకుండా రైతు సంక్షేమానికి వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వ్యవసాయ పరిశోధన స్థానంలో కొనసాగుతున్న తాత్కాలిక కలెక్టరేట్‌ను వెంటనే తరలించి పరిశోధనకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, నంద్యాల మార్కెట్ యార్డు రైతుల హక్కు అని, దానిని రైతుల కోసమే ఆధునికంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మార్కెట్ యార్డులో ఆధునిక గిడ్డంగులు, పంట నిల్వ కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు, శిక్షణా కేంద్రాలు, డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమస్య కేవలం నంద్యాల మార్కెట్ యార్డు భూమికి మాత్రమే పరిమితం కాదని, ప్రజా ఆస్తులను ఇతర అవసరాలకు మళ్లించే ధోరణికి ఇది నిదర్శనమని విమర్శించారు. రైతుల భూములను ఏ రాజకీయ పార్టీ కార్యాలయానికీ కేటాయించకూడదని, అవసరమైతే రాజకీయ పార్టీలు తమ సొంత స్థలాల్లో కార్యాలయాలు నిర్మించుకోవాలని సూచించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయాభివృద్ధి, పరిశోధన కేంద్రాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు ప్రజా ఉద్యమాల ద్వారానే పరిష్కారం అవుతాయని, రైతులు, ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడితే ప్రజావ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకునే పరిస్థితి ఏర్పడుతుందని నాయకులు పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా ప్రజలంతా కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ఉద్యమం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, రైతుల హక్కులు, ప్రజా ఆస్తుల పరిరక్షణ మరియు వ్యవసాయ భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమమని నిర్వాహకులు స్పష్టం చేశారు. రైతు దేశానికి వెన్నెముక అని, వ్యవసాయానికి సంబంధించిన ప్రజా ఆస్తులను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ మహాసత్యాగ్రహ దీక్షలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు సహదేవరెడ్డి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక కన్వీనర్ అరుణ్, నాయకులు రాజశేఖర్, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక కన్వీనర్ రామకృష్ణారెడ్డి, రాంబాబు, న్యాయవాది శంకరయ్య, నాయకులు ఏజెస్ హుస్సేన్, క్రిష్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు చౌడప్ప, రైతు సంఘం నాయకులు సోమన్న, నరశింహులు, నాయకులు నాగరాజు, కే.సీ. కెనాల్ పరిరక్షణ కమిటీ నాయకులు బెక్కం రామసుబ్బారెడ్డి, యాగంటి బసవేశ్వర రైతు సంఘం నాయకులు ఎం.సీ. కొండారెడ్డి, ఆల్ మదాద్ ఫౌండేషన్ నాయకులు ఆకుమల్ల రహీం, నాయకులు ఖాజా మొహద్దీన్, కాంగ్రెస్ పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షుడు చింతలయ్య, నంది రైతు సమాఖ్య నాయకులు మధుసూధన్ రెడ్డి తదితర రైతు, ప్రజా సంఘాల నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు పంట బీమా తప్పనిసరి చేయించుకోవాలి.

## జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు



బేతంచెర్ల జూలై 25 (నందిపత్రిక ). ప్రస్తుత ఖరీఫ్-2026 సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు తాము సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా ఈ-పంట బీమా చేయించుకోవాలని శనివారం రైతులకు సూచించారు. బేతంచెర్ల మండల పరిధిలోని ఎంబాయి గ్రామ రైతు సేవా కేంద్రంలో, రైతులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు ఆలస్యమైనా లేదా అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగినా, బీమా ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. రైతులు ఆన్‌లైన్ ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సహాయకులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# వర్షం కురువక మొక్కజొన్న పంటను గొర్రెలకు వదిలేసిన రైతు.



జూపాడుబంగ్లా, జూలై: 25 :(నంది పత్రిక): ఖరీఫ్ లో సాగుచేసిన మొక్కజొన్న పంటను ఓ రైతు వర్షాలు కురువక పంట ఎండిపోతున్న తరుణంలో గొర్లు మేపుకునేందుకు వదిలేసిన వైనం పలువురిని కంటతడి పెట్టిస్తుంది వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో చాకలి రామకృష్ణుడు అనే రైతు 4 ఎకరాల పొలమును కౌలుకు తీసుకొని ఖరీఫ్ మొక్కజొన్న పంటను ఇటీవల కురిసిన అరకొరా వర్షాలకు సాగు చేయడం జరిగింది. అయితే వర్షాలు కురుస్తాయి అన్న నమ్మకంతో ఉన్న రైతుకు నిరాశ ఎదురయింది. ఒక ఎకరా పొలమును రూ 25 వేలకు కౌలు చెల్లించి నాలుగు ఎకరాలకు లక్ష రూపాయలను ఇప్పటివరకు పంట పెట్టుబడి కై సాగుచేసిన 40 వేల రూపాయలు నష్టపోవడం జరిగిందని రైతు వాపోయాడు. ఈ ఖరీఫ్ సీజన్ లో పంట పెట్టుబడికై దాదాపుగా లక్ష యాభై వేల రూపాయలను అప్పు చేయడం జరిగిందని తెలిపారు. ఏలినో ప్రభావంతో వర్షాలు కుడవకపోవడంతో ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంట ఎండిపోతున్నాడంతో గొర్లు మేపుకొని ఎందుకు వదిలేసినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కౌలు రైతు ను ఆదుకోవాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

# నేడు (26న) శ్రీ ప్రగడ కోటయ్య జయంతి రాష్ట్ర వేడుకలు..!

కడప, బ్యూరో చీఫ్ జూలై 25: నంది పత్రిక

రాష్ట్ర ప్రభుత్వం అధికారిక రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తున్న శ్రీ ప్రగడ కోటయ్య జయంతి కార్యక్రమాన్ని ఆదివారం (26న) ఉదయం 10 గంటలకు కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కోసిగి మల్లికార్జునుడు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, నేత కార్మికులు, ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు. అందరూ ఆహ్వానితులేనని, ఆసక్తి గల ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని డీఆర్వో మల్లికార్జునుడు పేర్కొన్నారు.

# ఢిల్లీ: సీజేపీ ఆందోళన నేపథ్యంలో వరుసగా 4వ రోజు మెట్రో ఆంక్షలు..!

నేడు సెంట్రల్ ఢిల్లీలోని 18 మెట్రో స్టేషన్లను మూసివేసిన డీఎంఆర్సీ. నేడు ఉదయం 7:30 గంటల నుంచి మెట్రో స్టేషన్లు మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్వే కార్పొరేషన్(ణవీ=జ) ప్రకటన. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు మెట్రో స్టేషన్లు మూసివేత.

# సర్ ప్రక్రియలో సమర్థవంతంగా పనిచేసారు

## బూత్ లెవెల్ ఏజెంట్లను అభినందించిన మాజీ ఎమ్మెల్యే





కోవెలకుంట్లజులై 25నందిపత్రిక ఇటీవల జరిగిన సర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఎజెంట్ల పనితీరును మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అభినందించారు. శనివారం కోవెలకుంట్ల పట్టణం వి ఆర్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో సర్ డ్రాఫ్ట్ రోల్ పక్రియ పై కోవెలకుంట్ల, సంజామల మండలాల వైఎస్సార్సీపీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్బంగా మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి సర్ పక్రియలో సమర్థవంతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ లందరిని అభినందించారు. అదే విదంగా వైఎస్సార్సీపీ ఏ కార్యక్రమాన్ని అప్పజెప్పిన విజయవంతం చేయాలని వారికీ సూచించారు. కార్యక్రమం లో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అంబటి రవి రెడ్డి, పోచా వెంకటరామిరెడ్డి,అందె శ్రీనివాస రెడ్డి,గువ్వల రామకృష్ణ రెడ్డి, కానాల రవిరెడ్డి,చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,గుల్లదుర్తి నాగార్జున రెడ్డి,ముదిగేడు శేఖర్ రెడ్డి,లింగాల శేషి రెడ్డిరేవనూర్ హరినాథ్ రెడ్డి, ఎల్ ఐ సి రామసుబ్బారెడ్డి, మనోహర్ రెడ్డి,అక్బర్ భాష, దిల్క్ భాషా,దశరథ రామిరెడ్డి, ఎస్సీ బాబు,కోవెలకుంట్ల, సంజామల మండలాల బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి జన్మదిన వేడుకలు

ప్రొద్దుటూరు, జూలై 25: (నంది పత్రిక)మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది



భాస్కర్ ఆధ్వర్యంలో మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి జన్మదిన వేడుకలు ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మేకల వెంకటన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, మేకల వెంకటన్న మాట్లాడుతూ నాగమల్లేశ్వరి రెండు తెలుగు రాష్ట్రాల్లో దళితుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకురాలని, దళిత హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి నాగమల్లేశ్వరి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు జేష్ఠది మధు, ప్రొద్దుటూరు పట్టణ యువజన అధ్యక్షులు జాస్వర్, ప్రొద్దుటూరు తాలూకా యువజన అధ్యక్షులు మోపురి పుష్పరాజ్, ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి ప్రసాద్‌తో పాటు మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ విషయాన్ని మాల మహానాడు జి. చెన్నయ్య వర్గం కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ తెలిపారు.

# వైభవంగా తొలి ఏకాదశి..

## - వాసపురం, దొర్నీ ఆలయాలకు పోటెత్తిన భక్తులు





రుద్రవరం ప్రతినిధి జులై 25 (నంది పత్రిక): హిందూ సంప్రదాయంలో మహావిష్ణువు శేషపాన్పుపై యోగనిద్రలోకి వెళ్లే అత్యంత పవిత్రమైన రోజుగా భావించే 'తొలి ఏకాదశి'ని పురస్కరించుకుని రుద్రవరం మండల కేంద్రానికి సమీపంలోని శ్రీ వాసపురం వెంకటేశ్వర స్వామి, శ్రీ దొర్నీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాలు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం మరియు తొలి ఏకాదశి పర్వదినం ఒకేరోజు కలిసి రావడంతో ఈ ఆలయాలకు భక్తుల రద్దీ విశేషంగా పెరిగి ఉదయం నుంచే ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా స్వామివార్లకు భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలు, కుంకుమార్చనలు, గోవింద నామ స్మరణలు నిర్వహించారు. కాగా, శ్రీ వాసపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దర్శనానికి విచ్చేసిన భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదాన సదుపాయాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. భారీగా తరలివచ్చిన భక్తుల వాహనాలతో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కోలాటం భక్తులను అలరించింది.

# ఉచిత నీట్ కోచింగ్, ఉచిత ల్యాప్‌టాప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

## -- రాజ్యసభ మాజీ సభ్యులు టి.జి. వెంకటేష్
## -- హెచ్ఎస్‌డీటీ ఫౌండేషన్ లోగో, ఎన్‌లైటెన్ ఐఐటీ ఆ మెడికల్ అకాడమీ ప్రారంభోత్సవం







నంది పత్రిక కల్లూరు పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో హెచ్ఎస్‌డీటీ (సూణు) ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు శ్రీ టి.జి. వెంకటేష్ అన్నారు. కర్నూలులో హెచ్ఎస్‌డీటీ ఫౌండేషన్ నూతన లోగోతో పాటు 'ఎన్‌లైటెన్ ఐఐటీ ఆ మెడికల్ అకాడమీ'ని ఆయన చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ డాక్టర్ నజీర్ అహ్మద్ జలాల్ మాట్లాడుతూ... డాక్టర్ కావాలనే కల ఉన్న ప్రతి మధ్యతరగతి, పేద ప్రతిభావంతుడైన విద్యార్థికి హెచ్ఎస్‌డీటీ ఫౌండేషన్ ద్వారా లక్షల రూపాయల విలువైన నీట్ (చీజుజు) కోచింగ్‌ను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కేవలం హాస్టల్ వసతి రుసుము మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. అలాగే, ఇంజినీరింగ్ వైపు వెళ్లే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎంసెట్ (జూ్రాజజు) లో క్వాలిఫై అయిన ప్రతి విద్యార్థికి ఫౌండేషన్ తరఫున ఉచితంగా ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. శ్రీ టి.జి. వెంకటేష్ గారి ప్రోత్సాహంతో ఇలాంటి బృహత్తర సేవా కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ రెహాన్, నీట్ కో-ఆర్డినేటర్ షేక్ ఇంతియాజ్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ దేవన్న మరియు టీమ్ సభ్యులు మాట్లాడుతూ... కర్నూలు జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అర్హులైన విద్యార్థులందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

# మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలను తీర్చుకుందాం.

## గూటుపల్లె గ్రామంలో పర్యటించిన బుగ్గన అర్జున్ రెడ్డి




బేతంచెర్ల 25 జూలై (నందిపత్రిక ) బేతంచెర్ల మండల పరిధిలోని గూటుపల్లె గ్రామంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి శనివారం పర్యటించారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శ్రీ పెద్దరాజు స్వామి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తర్వాత గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ మహిళలను, గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత రెండేళ్లుగా గ్రామంలో కొత్త పింఛన్లు మంజూరు కాలేదని, వీధి దీపాలు సరిగా లేవని, మరుగుదొడ్లు, డ్రైనేజీ కాలువల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అర్జున్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సీహెచ్.చలం రెడ్డి, మాజీ చైర్మన్ సీహెచ్ లక్ష్మి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి, గౌరుమానుకొండ గ్రామ మాజీ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు, వైఎస్సార్సీపీ నాయకులు బొల్లవరం శ్రీనాథ్ రెడ్డి, బుగ్గన కుమార్ రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, సలీం,ఖాజా, అడపాల తిరుమలేష్, లోడింగ్ రాఘవరెడ్డి, రియాజ్, గూటుపల్లె గ్రామ మాజీ సర్పంచ్ శ్రీరామ రాములు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నివాస స్థలాలపై కక్ష సాధింపు.

## న్యాయం చేయాలంటూ ఉప తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న గిరిజన మహిళలు.







రుద్రవరం ప్రతినిధి జులై 25 (నంది పత్రిక): రుద్రవరం మండలంలోని హరినగరం గ్రామంలో నివసిస్తున్న గిరిజన, హరిజన వాసులకు చెందిన స్థలాలపై కొందరు కక్ష సాదింపు లో భాగంగా మా స్థలాలను ఆక్రమించుకోవడానికి ట్రాక్టర్లతో దున్ని వేశారని వీరిపై చర్యలు తీసుకోవాలని హరినగరం గిరిజనమహిళలు తెలిపారు. శనివారం మాకు చెందిన స్థలాలను ఆక్రమణ చేశారంటూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖరయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హరినగరం గ్రామానికి చెందిన మాకు గూడులేని నిరుపేదలుగా మమ్మల్ని గుర్తించి నాకు నివసించేందుకు ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసి సంబంధిత రెవెన్యూ అధికారులు జారీచేసిన మంజూరు పత్రాలను అందజేశారు. మా ఆర్థిక ఇబ్బందుల వల్ల మేము పక్క గృహాలను మాకు కేటాయించిన స్థలాల్లో నిర్మించుకోలేక పోయాము. ప్రస్తుతం కొందరు ప్రభుత్వం మాకు కేటాయించిన స్థలాలలో అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్లతో దున్నివేశారు. ఇది అన్యాయమని అక్రమార్కులను అడిగితే బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. గిరిజన హరిజనలకు సంబంధించిన స్థలాలపై దౌర్జన్యంగా ప్రవేశించిన వారిపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నామన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 'వ్యవసాయ విద్య'పై ప్రత్యేక అవగాహన తరగతులు

## - విద్యార్థినులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై విలువైన మార్గదర్శనం చేసిన గుజ్జుల గౌరీశ్వర నాయుడు
## - అరటి, మామిడి సాగు, కలుపు నివారణ, డ్రిప్ -- స్ప్రింక్లర్ సేద్యంపై అవగాహన



నందికొట్కూరు జులై 25(నంది పత్రిక )లక్ష్మాపురంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో వ్యవసాయ రంగంపై ప్రత్యేక అవగాహన తరగతుల కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని 9వ, 10వ తరగతులు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినులకు వ్యవసాయ బోధన అందిస్తున్న ఒకేషనల్ లెక్చరర్ శివపురం నజియా ఆహ్వానం మేరకు, శిక్షణ పొందిన దేశి డీలర్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు గెస్ట్ లెక్చరర్‌గా హాజరై విద్యార్థినులకు బోధన చేశారు. 9వ తరగతి విద్యార్థినులకు అరటి, మామిడి వంటి ఉద్యాన పంటల సాగు విధానాలు, వాటి సంరక్షణ మరియు దిగుబడి పెంపొందించే పద్ధతులపై అవగాహన కల్పించారు. 10వ తరగతి విద్యార్థినులకు పంటల్లో కలుపు మొక్కల నివారణ లో అందుబాటులో ఉన్న ఆధునిక పద్ధతుల గురించి వివరించారు. అదేవిదంగా ఇంటర్మీడియట్ విద్యార్థినులకు నీటి పొదుపును ప్రోత్సహించే స్ప్రింక్లర్, డ్రిప్ ఇరిగేషన్ (బిందు-తెలికపాటి సేద్యం) ప్రాముఖ్యత మరియు సూక్ష్మ సేద్య విధానాల వల్ల కలిగే ప్రయోజనాలను స్పష్టంగా తెలియజేశారు. తరగతుల అనంతరం విద్యార్థినులు అడిగిన పలు సందేహాలకు ఆయన ఉదాహరణలతో సవివరంగా సమాధానాలు ఇచ్చారు. ఆసక్తిగా ప్రశ్నలు అడిగిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులలో వ్యవసాయంపై శాస్త్రీయ అవగాహన, ఆసక్తి పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



## టిడిపి లీగల్ సెల్ ప్రముఖ న్యాయవాది తులసి రెడ్డి

నంద్యాల సిటీ బ్యూరో జులై 25 ( నంది పత్రిక )

***నంద్యాల తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కార్యాలయం లో శనివారం టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.***

ఈ సమావేశంలో న్యాయవాదులు తులసి రెడ్డి, ఖలీల్ , హుస్సేన్ భాష, సాయిరాం రాయల్ లు మాట్లాడుతూ నిన్న కొంతమంది న్యాయవాద మిత్రులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గారు వెళ్లి పరామర్శిస్తూ కూటమి ప్రభుత్వం ఏమి చేయలేదా అని అనడం తగదని అన్నారు . నంద్యాలలో ఈరోజు ఇంత పెద్ద కోర్టు కాంప్లెక్స్ భవనాలు వచ్చాయంటే దానికి గతంలో తెలుగుదేశం నాయకులు ఏరాసు ప్రతాప్ రెడ్డి గారు చేసిన కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు. ఆనాడు ప్రభుత్వం నుండి సుమారు 18 నుండి 20 కోట్ల రూపాయల నిధులను తెప్పించి, ఎంతో శ్రమకోర్చి ఈ భవనాలను నిర్మించడం జరిగిందని, ఈ విషయాన్ని న్యాయవాదులు గుర్తుంచుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన న్యాయశాఖ మంత్రి ఫరూక్ గారి చొరవతో నంద్యాలలో 4 కొత్త కోర్టులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు . ఈ కోర్టులను హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కృష్ణమోహన్ గారు, జస్టిస్ శ్రీనివాసరెడ్డి గారితో పాటు మరో ఇద్దరు జడ్జీలు విచ్చేసి ఎంతో ఘనంగా ప్రారంభించారని తెలిపారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాయలసీమ ప్రాంతంలో, ముఖ్యంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ బెంచ్ ఏర్పాటు ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని, ఇది త్వరలోనే అందుబాటులోకి రానుందని తెలిపారు. దీనివల్ల చిత్తూరు, అనంతపురం, కడప, నెల్లూరు, ఒంగోలు వంటి దాదాపు 8 జిల్లాల ప్రజలకు, కక్షిదారులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని,

విజయవాడ వరకు వెళ్లే శ్రమ తప్పుతుందని వివరించారు. ఈ ప్రక్రియను న్యాయశాఖ మంత్రి ఫరూక్ గారు మరియు లా సెక్రటరీ గారు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు .
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) గత ప్రభుత్వ





హయాంలో కోర్టు బార్ అసోసియేషన్ పక్కన కాంపౌండ్ వాల్ (గోడ) కూలిపోతే, దానిని కనీసం మరమ్మతు చేయడానికి కూడా పైసా నిధులు ఇవ్వలేదని తులసి రెడ్డి విమర్శించారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 6 నెలల కాలంలోనే ఆ కాంపౌండ్ వాల్‌ను నిర్మించి చూపించామని అన్నారు . గత



ప్రభుత్వం న్యాయవాదుల కోసం ఒక్క 10 రూపాయలైనా వెచ్చించిందా అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో 'లా నేస్తం'
పథకం కింద కేవలం 5 వేల రూపాయలు ఇస్తూ, 10 మందికి ఇచ్చి 100 మందికి ఇస్తున్నట్లు ప్రచారం చేసుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం ప్రకారం జూనియర్ న్యాయవాదులకు 10,000 రూపాయల స్టైఫండ్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటోందని, దీనికి సంబంధించిన ఫైల్ ప్రస్తుతం లా సెక్రటరీ పరిశీలనలో ఉందని, త్వరలోనే న్యాయవాదులకు ఈ స్టైఫండ్ అందుతుందని భరోసా ఇచ్చారు. అలాగే ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో ఏ న్యాయవాది అయినా మరణిస్తే, వారి కుటుంబాలకు లీగల్ సెల్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అటెస్టేషన్‌తో స్టేట్ బార్ కౌన్సిల్‌కు దరఖాస్తులు పంపి, ప్రభుత్వం నుండి మరియు బార్ కౌన్సిల్ నుండి ఆర్థిక సహాయం అందేలా చూస్తున్నామని వివరించారు. న్యాయవాద మిత్రులంతా వాస్తవాలను గ్రహించాలని, కొందరు రాజకీయ స్వార్థం కోసం, వైసిపి ట్రాప్‌లో పడి చేస్తున్న ఆరోపణలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో, మంచి మనస్సుతో న్యాయవాదులందరి సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు .
ఈ సమావేశంలో లీగల్ సెల్ ప్రతినిధులు గౌరీ శంకర్, ప్రతాపరెడ్డి, మహమ్మద్, పిట్టల హనీఫ్ , ప్రముఖ న్యాయవాదులు పాల్గొన్నారు.

## జాతీయ తెలుగు సారస్వత పరిషత్ దేశ రాజధానిలో తెలుగు వెలుగు సంబరాలకు ఆహ్వానం

పోరుమామిళ్ల, జులై 25 (నంది పత్రిక తెలుగు భాష సాహిత్యం సాంస్కృతి వైభవాన్ని



జాతీయస్థాయిలో చాటి చెప్పే లక్ష్యంతో జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ తెలుగు వెలుగు సంబరాలు 2026 కార్యక్రమానికి పోరుమామిళ్ళకు చెందిన రచయిత బొల్లు రామ్మోహన్ కు ఆహ్వానం అందింది ఈ కార్యక్రమం న్యూఢిల్లీలోని ఆంధ్ర భవన్ లో 28/07/2026 సాయంత్రం నాలుగు గంటలకు కేంద్ర ఉక్కుగనుల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అధ్యక్షతన, జి కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు, కింజారపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమాన శాఖ మంత్రివర్యులు, డాక్టర్ బ్రహ్మోసాని చంద్రశేఖర్ కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ మంత్రి, బండి సంజయ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు, అలాగే రాజ్యసభ సభ్యులు లోక్సభ సభ్యులు అందరూ హాజరై డాక్టర్ సి నారాయణ రెడ్డి గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ విశేష ప్రతిభ వాగ్దేవి పురస్కారాన్ని బొల్లు రామమోహన్ కు అందజేయనున్నారని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ డాక్టర్ కేశరాజు రాంప్రసాద్ గారు తెలిపారు.

## వర్షాబావ పరిస్థితుల్లో పంటల సంరక్షణలి

నంది పత్రిక ఆత్మకూరు.. ఈరోజు నల్లకాల్వ గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి





కె. హేమలత మొక్కజొన్న ,పత్తి , సోయాచిక్కుడు పంట పొలాలను సందర్శించడం జరిగింది , మొక్కజొన్న పంటలో తేమ సంరక్షణ మరియు కలుపు నివారణ కొరకు అంతరకృషి చేయాలని అలాగే నీటి ఎద్దడి తట్టుకోవడానికి 2% యూరియా అనగా 20 గ్రాములు యూరియా లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు పత్తి పంటలో బెట్టపరిస్థితుల నివారణ కొరకు 13-0-45 లేదా 19.19.19 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి చేసుకోవాలని పత్తి పంటలో మెగ్నీషియం దాతు లోపాన్ని గమనించడం జరిగింది దీని నివారణకు 5 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అలాగే పత్తి పంటలో పూత ,పిందె రాలడం గమనించడం జరిగింది . దీని నివారణకు బోరాను రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఆత్మకూరు మండలంలోని రైతులు మొక్కజొన్న పత్తి సాగు చేసిన రైతులు పంటల బీమా చేసుకోవాలని ఈనెల 31 .7. 2026 చివరి తేదీ కనుక రైతులందరూ తప్పకుండా భీమా చేసుకోవాలని తెలిపారు ఎలినినో ప్రభావం ఆగస్టు మరియు సెప్టెంబర్ లో అధికంగా ఉంటుంది కావున విత్తనం వేయని రైతులు వరి మొక్కజొన్న వంటి పంటలు వేసుకోకుండా తక్కువ నీటితో పండే పంటలను మినుము, పెసర ,జొన్న, ప్రొద్దుతిరుగుడు వంటి పంటలను సాగు చేయాలని తెలియజేశారు కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ కుమార్ గ్రామ వ్యవసాయ సహాయకురాలు పార్వతి బాయ్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## సూపర్ సిక్స్ హామీలు కాగితాలకే పరిమితం... ప్రజలకు మాత్రం సూపర్ షాక్‌లు....

### మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష

కడప జూలై 25 నందిని ప్రతినిధి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రచారాలకే పరిమితమైన ప్రభుత్వం ఇది.కడప ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ఎక్కడిదాకా వచ్చిందో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉంది.
సొంత మేనిఫెస్టోనే అమలు చేయలేని ఎమ్మెల్యే రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.
ఎన్నికల ముందు ఒక మాట... ఎన్నికల తర్వాత మరో మాట చెప్పడం కూటమి ప్రభుత్వ నైజమైంది. ప్రచారం కోసం ప్రజల గడప తొక్కే ముందు, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.
ఇంటింటికి వెళ్లే టీడీపీ నాయకులు, ఎమ్మెల్యేలు ప్రజల ఆగ్రహానికి, ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలి.




కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని ప్రతి వర్గం చర్చించుకుంటోంది.
హామీలు నెరవేర్చకుండా ప్రచారం చేయడం ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నమేనని వైఎస్సార్‌సీపీ విమర్శిస్తోంది.

ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ఉంటే ముందుగా ఎన్నికల హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్.
రానున్న రోజుల్లో ప్రజల తీర్పే కూటమి ప్రభుత్వ పనితీరుకు అసలు నివేదిక కానుందని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జయచంద్ర రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బసవరాజు, మహమ్మద్ షఫీ, త్యాగరాజు, కే.బాబు, శ్రీరంజన్ రెడ్డి, నార్త్ జోన్ మండల అధ్యక్షులు బీహెచ్.ఇలియాజ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట కృష్ణ, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు కంచుపాటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి.. స్మార్ట్ కిచెన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

కడప, జూలై 25:నంది పత్రిక ప్రతినిధి వైఎస్ఆర్ కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. పి.



యుగంధర్ శనివారం కడప నగరంలోని మున్సిపల్ హైస్కూల్ మెయిన్ స్మార్ట్ కిచెన్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశుభ్రత, ఆహార తయారీ విధానాలు, తాగునీటి సదుపాయం, వంటశాల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వంటశాలలో ఎల్లప్పుడూ పరిశుభ్రత పాటిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) కిట్‌ను అందజేశారు. వంటశాల సిబ్బందికి వంట సమయంలో సంభవించే కాలిన గాయాలు, స్వల్ప గాయాలకు తక్షణ చికిత్స అందించేందుకు అవసరమైన సామగ్రిని కిట్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే సరైన ప్రథమ చికిత్స అందించడం ద్వారా గాయాల తీవ్రతను తగ్గించవచ్చని, అవసరమైతే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సంబంధిత వైద్యాధికారి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త, 108 అంబులెన్స్ అత్యవసర సంప్రదింపు నంబర్లతో కూడిన జాబితాను ప్రధానోపాధ్యాయులకు అందజేసి, అవసరమైన సమయంలో వెంటనే వైద్య సేవలు పొందాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులతో పాటు వంటశాల సిబ్బంది ఆరోగ్య భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తూ, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, అత్యవసర వైద్య సదుపాయాలు ప్రతి విద్యాసంస్థలో అందుబాటులో ఉండేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని డీఎంహెచ్‌వో డా. పి. యుగంధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్ డాక్టర్ ఆరిఫుల్లా, డీపీఎంఓ డాక్టర్ మహమ్మద్ తాహా, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యాగనందీశ్వర స్వామికి ఘనంగా ప్రత్యేక పూజలు

**☛15 ఏళ్ల తర్వాత అడవికి తరలివెళ్లిన వేలాదిమంది భక్తులు**

**☛వర్షాలు కురవాలని నల్లమల అడవిలో యాగనందీశ్వరునికి పూజలు తీర్థప్రసాదాలు, అన్నదానం.**

వెలుగోడు జూలై 25(నంది పత్రిక): వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ వెలుగోడు గ్రామ ప్రజలు, రైతు సంఘం ఆధ్వర్యంలో గత ఎనిమిది రోజులుగా గ్రామంలోని ప్రతి వీధిలో నిర్వహించిన



యాగనందీశ్వర స్వామి భజనలు, పూజా కార్యక్రమాలు శనివారం ఘనంగా ముగిశాయి.
?ఈ సందర్భంగా దాదాపు 15 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత, వెలుగోడు గ్రామానికి 15 కిలోమీటర్ల దూరంలో నల్లమల అటవీ ప్రాంతంలో వేంచేసియున్న శ్రీ యాగనందీశ్వర స్వామి వారి సన్నిధికి భక్తులు విశేషంగా తరలివెళ్లారు. ?సమృద్ధిగా వర్షాలు కురిపించి వరుణ దేవుడు కరుణించాలని కోరుతూ స్వామి వారికి పూజలు నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణలు, ఆధ్యాత్మిక భజనల నడుమ స్వామివారికి తీర్థప్రసాదాలు సమర్పించి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం, అక్కడికి విచ్చేసిన వేలాదిమంది భక్తులకు రైతు సంఘం ప్రతినిధులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

# క్యాండిల్ లైట్ మార్చ్, సత్యాగ్రహం విజయవంతం.

- సయ్యద్ గౌస్ పీర్



కడప, జూలై 25 నందిని ప్రతినిధి నీట్/సి బీఎస్ ఈ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలను ఖండిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ కడప నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కోటి రెడ్డి సర్కిల్ నుండి ఐటీఐ సర్కిల్ వరకు క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించి, అనంతరం ఐటీఐ సర్కిల్ వద్ద సత్యాగ్రహం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు, మహిళలు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు మద్దతుగా తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా కడప నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఘౌస్ పీర్ మాట్లాడుతూ, నీట్/సీబీ ఎస్ఈ పరీక్షల్లో జరిగిన అవకతవకలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను పరిరక్షించేందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్యక్రమంలో మృతి చెందిన విద్యార్థులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారము మరియు పోలీసుల రూపంలో వచ్చిన దుండగులను కనిపెట్టి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమని, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను తెలియజేస్తూ ఈ క్యాండిల్ లైట్ మార్చ్, సత్యాగ్రహాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప నగర కాంగ్రెస్ కమిటీ సభ్యులు, డివిజన్ ఇన్‌చార్జీలు, బూత్ స్థాయి నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ సేవాదళ్, మైనారిటీ సెల్, ఎస్ సి సెల్, కేకేసి తదితర అనుబంధ విభాగాల నాయకులు అయినా అంజన్ కుమార్, సౌదాగర్ సాదిక్, సిద్ధిక్, కరిముల్లా, సర్దార్ భాష, మహబూబ్ బాషా, మురాద్, ఖాజాపీర్, షేక్ అన్వర్,నాసిర్ ఖాన్, ముతహర్,సుబ్రహ్మణ్యం, అమీదా ఖానం, జమీల్, ఆరిఫ్, కార్యకర్తలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్--సీబీఎస్ఈ అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన రాజీనామాను భారత రాష్ట్రపతి తక్షణమే ఆమోదించాలి.

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.
- నీట్ తదితర పరీక్షల పేపర్ లీక్ వ్యవహారమంతాటిపైన జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలి.
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి

కడప, జూలై 25,నందిని ప్రతినిధి దేశవ్యాప్తంగా నీట్, సీబీఎస్ఈ పరీక్షలలో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలు, నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు, యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, ఈ పరిస్థితికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన రాజీనామాను భారత రాష్ట్రపతి ఆమోదించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు కడప వన్‌టౌన్ గాంధీ విగ్రహం వద్ద జిల్లా




కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన మరియు సత్యాగ్రహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని పరీక్షల అక్రమాల వల్ల నష్టపోయిన విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.
ఈ సందర్భంగా ఎన్.డి. విజయ జ్యోతి మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును నిర్మించే విద్యా వ్యవస్థలో వరుసగా జరుగుతున్న వైఫల్యాలు అత్యంత ఆందోళనమని అన్నారు.
దేశంలోని ప్రతి విద్యార్థికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ తమ పోరాటాన్ని కొనసాగిస్తుందని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని ప్రజాస్వామ్య మార్గాల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎన్.డి. విజయ జ్యోతి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు..పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్ కడప పులివెందుల ప్రొద్దుటూరు కమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్లు బండి జకరయ్య ధ్రువ కుమార్ రెడ్డి ఇర్ఫాన్ బాషా అశోక్ కుమార్ రెడ్డి , అబ్దుల్ సత్తార్, రాహమతుల్లా ఖాన్, రామకృష్ణ, కోటపాటి లక్ష్మయ్య సిరాజుద్దీన్ హమీద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుభాన్ బి, జహుర్, దాసరి శ్రీనివాసులు, శామీర్ హుస్సేన్, జాబీర్ అలీ, అబీద్ ఖాన్, మామిళ్ళ బాబు, ఆసిఫ్ అలీ ఖాన్, రఫీఖ్ ఖాన్ (ఎన్ఆర్ఐ); రాజశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, అబుతుల్లా, సుధాకర్ రెడ్డి, తిరుమల శెట్టి వేమయ్య, బద్రీనాథ్, షబానా, సంతోషమ్మ,, శీలం గంగయ్య, పాలెం హరిప్రసాద్, అన్వర్ షేక్, అబ్బాస్, మహబూబ్ బాషా, షేక్ మౌలాలి, షేక్ కలందర్, షేక్ మొహమ్మద్ గౌస్,

## విద్యార్థుల విజయం దేశానికి ఆదర్శం.. యువత జోలికి రావద్దు

-- ముత్యాల ప్రసాద్ రావు, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి



పోరుమామిళ్ల జూలై 25 : (నంది పత్రిక)నీట్ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపిందని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు అన్నారు. సుమారు 35 రోజుల పాటు విద్యార్థులు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు శాంతియుతంగా నిర్వహించిన నిరసన ఉద్యమం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని పేర్కొన్నారు.
విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయడం ఉద్యమ విజయంగా భావించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతను మరింత బలోపేతం చేయాలని కోరారు.
పోటీ పరీక్షలకు విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి సిద్ధమవుతారని, ఒక్క పేపర్ లీకేజీ వారి ఆశయాలు, భవిష్యత్తు, మానసిక స్థైర్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు బాధ్యులపై వేగవంతమైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
అలాగే నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆందోళనల సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. శాంతియుత నిరసనల్లో విద్యార్థులపై అతిగా బలప్రయోగం చేసిన అధికారుల పాత్రపై కూడా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులు మరియు రైతుల సమస్యలను ప్రభుత్వాలు సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని సూచించారు. ఇకపై పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలు జరగకుండా కఠిన చట్టాలు తీసుకువచ్చి, పరీక్షా వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని ముత్యాల ప్రసాద్ రావు ప్రభుత్వాలను కోరారు.

## సబ్ రిజిస్టర్ ఆఫీస్ పై ఆధారపడి జీవనం చేస్తున్న డాక్యుమెంట్ టేటర్స్ సమస్యలను పరిష్కరించాలి ::సిపిఐ



కర్నూలు సిటీ నందిపత్రిక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో శనివారం కల్లూరు లోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ టేటర్స్ గత ఐదు రోజులుగా చేస్తున్న ఆందోళనకి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే జగన్నాథం సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి సి మహేష్ అఖిలభారత యువజన సమాక్య నగర కార్యదర్శి ఎం బీసన్న సిపిఐ నగర నాయకులు శివ రామాంజి డాక్యుమెంటేటర్స్ కు మద్దతు తెలియజేసిన వారిలో ఉన్నారు జగన్నాథం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డాక్యుమెంట్ టేటర్స్ కు శాపంగా మారిన 396 జీవోను తక్షణమే రద్దు చేయాలని రిజిస్ట్రేషన్ చేయించే దాంట్లో కూడా పి పి పి విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు రావడం చాలా దుర్మార్గమని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని రాయలసీమ జిల్లాల్లో ఉపాధి లేక పరిశ్రమలు లేక యువత డిగ్రీలు చదివి ఉద్యోగాలు లేక ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర వందల మంది డాక్యుమెంట్ టేటర్స్ గా పనిచేస్తూ ఉపాధి పొందుతూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు తీరా రాష్ట్ర ప్రభుత్వం డాక్యుమెంటేటర్స్ కడుపు కొట్టడం చాలా దుర్మార్గమైన చర్య అని తక్షణమే 396 జీవోను రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు మీరు చేస్తున్న టువంటి ఆందోళన చాలా న్యాయబద్ధమైనదని మీ ఆందోళనకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అవసరమైతే మా పార్టీ తరఫున రాష్ట్ర రెవిన్యూ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని వారికి హామీ ఇచ్చారు మీ ఆందోళన విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డాక్యుమెంటేటర్స్ కమిటీ నాయకులు ఖ రజాక్,జేమ్స్ చందు రామకృష్ణ డోన్ భాష మరియు డాక్యుమెంట్ టేటర్స్ ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వెలుగోడు మేజర్ పంచాయతీ నూతన కార్యదర్శిగా షేక్ మొహమ్మద్ ఇర్ఫాన్


- గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతీ
- నూతన కార్యదర్శికి ఎస్డిపిఐ నాయకుల ఘన సన్మానం



వెలుగోడు జూలై 25 (నంది పత్రిక): వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ నూతన పంచాయతీ కార్యదర్శిగా షేక్ మొహమ్మద్ ఇర్ఫాన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.?అనంతరం గ్రామంలో ఎదురవుతున్న పలు రకాల సమస్యలను నూతన కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన నాయకులు, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్యదర్శి, గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షుడు ఆరిఫ్ హుస్సేన్, కార్యదర్శి షేక్ తౌసీఫ్, కమిటీ సభ్యులు సయ్యద్ ఇంతియాజ్, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వరంగా మారిన పీ 4

- ఎంపీ నాగరాజు కృషితో ఆరుగురు పేద విద్యార్థుల ఫీజులు కట్టేందుకు ముందుకు వచ్చిన వ్యాపారవేత్త రవిచంద్ర
- సీ.ఎం చంద్రబాబు చేతుల మీదుగా విద్యార్థులకు చెక్కుల పంపిణీ



కర్నూల్ సిటీ నందిపత్రిక రాష్ట్రంలోని పేద కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతో సీ.ఎం చంద్రబాబు తీసుకొచ్చిన పీ4 కర్నూలు జిల్లాలోని నిరు పేద విద్యార్థులకు వరంగా మారింది.ఎంపీ బస్తిపాటి నాగరాజు కృషి తో పీ 4 కింద విద్యార్థుల చదువుకు కర్నూలుకు చెందిన వ్యాపారవేత్త రవిచంద్ర ఆర్థిక సహాయం అందించారు. కర్నూలు మండలం పంచలింగాల గ్రామానికి చెందిన నలుగురు పేద విద్యార్థులతో పాటు దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామానికి చెందిన విద్యార్థి, కౌతాళం మండలం ఆడసలదిన్నె గ్రామానికి చెందిన మరో విద్యార్థి మొత్తం ఆరుగురు విద్యార్థులు తమ చదువులకు ఆర్థిక సహాయం అందించాలని ఎంపీ నాగరాజును ఆశ్రయించగా, దీని పై స్పందించిన ఎంపీ వ్యాపారవేత్త రవిచంద్రతో మాట్లాడి పీ 4 కింద పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం అందించాలని కోరగా ఆయన ముందుకొచ్చారు... పంచాలింగాల గ్రామానికి చెందిన దుదేకుల సమీరా ఇంటర్ సెకండ్ ఫీజు కోసం రూ.82,000, సూర్య నారాయణ రెడ్డి యు.కే.జి రూ.24,000, జయదర్ రెడ్డి మూడవ తరగతి రూ.38,900, మానవిత సాయి రెడ్డి ఐదవ తరగతి రూ.41,800, పి.కోటకొండ గ్రామానికి చెందిన మంగలి గోవర్ధన్ ఇంటర్ సెకండ్ ఇయర్ రూ.65,000, ఆడసలదిన్నె గ్రామానికి చెందిన మాల పల్లవి బి.ఎస్సీ నర్సింగ్ 3వ సంవత్సరం రూ.66,000 మొత్తం విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజుల కోసం రూ.3,17,700 చెక్కులను ఆస్పరిలో జరిగిన సంజీవిని కార్యక్రమంలో పాల్గొన్న సీ.ఎం చంద్రబాబు చేతుల మీదుగా రవిచంద్ర కుమార్తె మైత్రేయి అందజేశారు.

## ఆస్పరి పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికిన కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూలు సిటీ నందిపత్రిక ఆస్పరి పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఘన



స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఆలూరు నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, నీటి పారుదల శాఖ మంత్రి టి.జి. భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జోనల్ కోఆర్డినేటర్ పల్లికూరు శ్రీనివాస రెడ్డి, ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన బలం అని పేర్కొన్నారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించి ప్రతి ఇంటికి చేర్చాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథంతో పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే రోజుల్లో మరింత బలమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి ఇచ్చిన మార్గదర్శకాల మేరకు పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం,

## విద్యార్థుల సంక్షేమం మరియు రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ దేయం




● విద్యార్థుల గళం దేశ గళంగా మారింది -- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై కాంగ్రెస్ స్వాగతం ● విద్యార్థులు న్యాయమైన డిమాండ్లకు సంఘీభావ ర్యాలీ ● ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం -- బీసీలు, విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ ఉద్యమం ఉధృతం ● విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ఉద్యమం -- కర్నూలులో ఒబీసీ జిల్లా సమీక్ష సమావేశం, భారీ ర్యాలీ ● రాష్ట్ర ఓబిసి కాంగ్రెస్ చైర్మన్ సొంటి నాగరాజు



కర్నూల్ సిటీ నందిపత్రిక

ఓబీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం, విద్యార్థుల సంక్షేమం మరియు రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ దేయం అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ సొంటి నాగరాజు అభిప్రాయపడ్డారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల ఓబీసీ కాంగ్రెస్ సమీక్ష జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాంతి నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన సొంటి నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు కర్నూలు జిల్లాలో బీసీలు, విద్యార్థులు మరియు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయడం, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లను పారదర్శకంగా అమలు చేయడం, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయడం, బీసీ సంక్షేమ పథకాలకు తగిన నిధులు కేటాయించడం, విద్య మరియు ఉపాధి అవకాశాలను విస్తరించడం అత్యవసరమని సమావేశం అభిప్రాయపడింది. సామాజిక న్యాయం అనేది కేవలం నినాదంగా కాకుండా ప్రభుత్వ విధానాల్లో ప్రతిబింబించాలని నాయకులు కోరారు. సమావేశంలో ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ లు), మోడల్ స్కూల్స్ మరియు బీసీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. తగిన వసతి సౌకర్యాలు లేకపోవడం, నాణ్యమైన ఆహారం అందకపోవడం, తాగునీటి సమస్యలు, మరుగుదొడ్లు మరియు పరిశుభ్రత లోపించడం, సిబ్బంది కొరత, విద్యా ప్రమాణాలు పడిపోవడం వంటి అంశాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమని, ఈ సమస్యలన్నింటినీ యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం "విద్యార్థుల గళం -- దేశ గళం" అనే నినాదంతో విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాంతి నాయుడు ఆధ్వర్యంలో భారీ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, ఒబీసీ విభాగ ప్రతినిధులు, యువజన నాయకులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ, "విద్యార్థులపై లాఠీలు కాదు... న్యాయం కావాలి. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును అణచివేయడం అంటే దేశ భవిష్యత్తును అణచివేయడమే. విద్యార్థుల గొంతును మూయించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు అని, యువత ఆకాంక్షలు, విద్యార్థుల హక్కులు మరియు రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని అన్నారు.

విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని, విద్యార్థులపై దాడులకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, విద్యార్థులు, యువత మరియు బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడుతుందని, వారి రాజ్యాంగ హక్కులు, సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాల కోసం ప్రజలతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తుందని అడ్వ. క్రాంతి నాయుడు బోయా స్పష్టం చేశారు. అనంతరం ఓబీసీ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తే ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని బీసీలను ఎన్నికలలో కరివేపాకుల వాడుకుంటున్నారని బీసీలు లేనిది ఏ ప్రజాప్రతినిధి గెలువ లేదని ప్రభుత్వాలు బీసీలకు తగిన ప్రాధాన్యతలు ఇవ్వాలని సాంబశివుడు తెలియజేశారు.

అనంతరం రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ ఓబీసీలు రాజకీయపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారని వారిలో చైతన్యం రావాలని ఓబీసీలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత న్యాయం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమ అనంతరం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చేయడంతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట బాణా సంచా పేల్చి కొండా రెడ్డి బురుజు వరకు విజయోత్సవ ర్యాలీ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, గౌరవ సలహాదారు సీనియర్ నాయకులు ఉండవెల్లి వెంకటన్న, నియోజకవర్గ కోఆర్డినేటర్లు ఎం కాసిం వల్లి, అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఐఎన్టియుసి జిల్లా చైర్మన్ అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ వై మారుతీ రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, ఓబిసి జిల్లా మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఈ లాజరస్, డిసిసి ఉపాధ్యక్షులు దిలీప్ ఢోకా, రియాజుద్దీన్, కోసిగి జిలాని, గోనెగండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముల్లా ఖాసీం వలి, రాజశేఖర్ ఆచారి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నస్వామి, ఐ ఎన్ టి సి సి టి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ హై అధిక సంఖ్యలో మహిళలు మొదలగువారు పాల్గొన్నారు.

# ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభం

☛భాగ్యోదయ హైస్కూల్

☛కో-ఆర్డినేటర్ కట్టా పరమేష్

బేతంచెర్ల జూలై 25 (నందిపత్రిక ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు భాగ్యోదయ హైస్కూల్ బేతంచర్ల కో-ఆర్డినేటర్, సీనియర్ ఉపాధ్యాయుడు కట్టా పరమేష్ తెలిపారు. శనివారం స్థానిక భాగ్యోదయ హైస్కూల్‌లో పాఠశాల లీగల్ అడ్వైజర్ నందిపల్లె నారాయణ ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మధ్యలో మానివేసినవారు, గృహిణులు, డ్రాప్ అవుట్ విద్యార్థులు, రెగ్యులర్ టెన్త్, ఇంటర్ ఫెయిల్ అయినవారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ పదోన్నతుల కొరకు ఓపెన్ స్కూల్‌లో చేరవచ్చని అన్నారు.

ప్రతి ఆదివారం మరియు ప్రతి నెల రెండవ శనివారం భాగ్యోదయ హైస్కూల్ (పుల్లమ్మ కల్లం వద్ద)లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు క్లాసులు ఉంటాయన్నారు. అతి తక్కువ ఖర్చుతో సులభంగా టెన్త్, ఇంటర్ కోర్సులు పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన తర్వాత రెగ్యులర్ కోర్సుల్లో చేరవచ్చని, అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగాలకు ఈ సర్టిఫికెట్లు చెల్లుబాటు అవుతాయని, పబ్లిక్ పరీక్షలు మార్చి



నెలలో రెగ్యులర్ విద్యార్థులతో పాటు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

పూర్తి వివరాలకు పాఠశాల పని వేళల్లో భాగ్యోదయ హైస్కూల్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, జ్యోతి, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

# ఏ కోడూరులో శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 25: బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు





గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి శనివారం భక్తిశ్రద్ధల మధ్య శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్న ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఉదారంగా దానం చేసిన యాతం మురళీశ్వర్ రెడ్డి, యాతం శివ శంకర్ రెడ్డి, నొస్సం సుబ్రహ్మణ్యం రెడ్డి, అల్లు రెడ్డి, మంగలి బాలుడు, రామసంజన్న తో పాటు మరికొందరు దాతలను గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యాతం కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు, సీతారామయ్య,మోహన్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, ద్వారం శ్రీనివాస్ రెడ్డి,దే రెడ్డి శివ శంకర్ రెడ్డి,శ్రీనివాసులు, వై వి శ్రీకాంత్ రెడ్డి,బిజ్జం గరటారెడ్డి, చౌటపల్లి ప్రసాదు, వల్లంపాటి ప్రసాదు, పూజారి జి కార్తికేయ, దాతలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఎన్ఎమ్ రాష్ట్ర మహాసభల

## సందర్భంగా అద్భుతమైన కళాకారుల ప్రదర్శన

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరంలోని వై జంక్షన్ నుండి మార్కెట్ యార్డ్ వరకు ప్రజా



నాట్యమండలి 11వ రాష్ట్ర మహాసభల సందర్భంగా కళాకారుల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో చెక్కభజనలు, గురవయ్యలు, డప్పు కళాకారులు, కోలన్నలు, విచిత్ర వేషాధారణలతో ర్యాలీ సాగింది. అనంతరం సప్దర్ హాస్మీ ఓపెన్ థియేటర్ (మార్కెట్ యార్డులో) గాదె సుబ్బారెడ్డి కళా ప్రాంగణంలో వీధి నాటకోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా సి ఉమామహేశ్వరరావు, సినీ దర్శకులు, సినిమా నటులు ఎన్ విజయలక్ష్మి, ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు కెవి సుబ్బారెడ్డి, తెలకపల్లి రవి సాహితీ స్రవంతి అధ్యక్షులు రాజకీయ విశ్లేషకులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రత్యామ్నాయ కళలు పాలకుల యొక్క దుర్మార్గాలను, అహంకారాన్ని, సమాజంలో జరుగుతున్న రుగ్మతలను ప్రశ్నించే లాగా ప్రజానాట్యమండలి వీధి నాటకోత్సవాల్లో ప్రదర్శిస్తున్న నాటికలు ఉన్నాయని తెలిపారు. ఈ రోజు జరిగిన షాట్ 2026 లో మొదట డప్పుల దరువులు, కోలన్నలు, మహిళల కోలాటం, అల్లా బోల్ నాటికలు, చెమట చుక్క డాన్స్, దొంగ బాబా ల నాటిక, వేమన కళా రూపం, స్వర్గంలో నరకం నాటిక, సల సల డాన్స్, రాయల సీమ రైతు నాటికలు కళాకారులు ప్రదర్శించారు. నాటికలను పెద్ద ఎత్తున ప్రజలు హాజరై వీక్షించారు. వీధి నాటకోత్సవాల్లో ఆహ్వాన సంఘం కార్యదర్శులు గౌస్ దేశాయ్ జి రామకృష్ణ, డి రాముడు పి నిర్మల రాధాకృష్ణ అంజి బాబు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చేసిన మరియు కర్నూలు జిల్లా నుండి హాజరైన కళా బృందాలు కళాకారులు పాల్గొన్నారు.

# మందపల్లి మందేశ్వర స్వామి దేవస్థానానికి
# రూ. 3.40 లక్షల ఆదాయం

మందపల్లి, జూలై 25 ((నందిపత్రిక ) దినపత్రిక) :- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న మందేశ్వర స్వామి వారి



దేవస్థానంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజలు, తైలాభిషేకముల ద్వారా మొత్తం రూ. 3,40,629 ఆదాయం సమకూరినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు. ఇందులో ముఖమండపం టిక్కెట్ల ద్వారా రూ. 28,700, ఏకాదశ రుద్ర తైలాభిషేకం ద్వారా రూ. 56,500, మహాన్యాస పూర్వక తైలాభిషేకం ద్వారా రూ. 40,425, తైలం సమర్పించి దర్శనం ద్వారా రూ. 13,280, తిలదానం ద్వారా రూ. 450, స్వయం హోమం ద్వారా రూ. 2,400, కేశఖండన ద్వారా రూ. 40, మాస కళ్యాణం ద్వారా రూ. 750 చొప్పున మొత్తం రూ. 1,42,545 ఆదాయం వచ్చిందన్నారు. అలాగే డిజిటల్ చెల్లింపుల (పీవోఎస్) ద్వారా రూ. 32,135, పరోక్ష పూజల ద్వారా రూ. 1,25,800, అన్నప్రసాదం విరాళాల రూపంలో రూ. 40,149 ఆదాయం లభించినట్లు వెల్లడించారు. మరొక ఆధ్యాత్మిక సందర్భంలో, హైదరాబాద్ మణికొండ వాస్తవ్యులు కాశీసోమయాజుల రమణకుమార్ సుబ్రహ్మణ్యం గత నెలలో మందేశ్వర స్వామి వారి దేవస్థానంలో మాస కళ్యాణం చేయించుకున్నారు. అనంతరం వారి కుమార్తె పూజ జూనియర్ సివిల్ జడ్జి పదవి నుండి సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందడంతో సంతోషం వ్యక్తం చేస్తూ దేవస్థానానికి ప్రత్యేక సందేశం పంపారు. స్వామి వారి కృపతోనే ఈ పదోన్నతి లభించిందని భావిస్తూ, వచ్చే నెల ఆగస్టు 09న మరొకసారి మాస కళ్యాణాన్ని పరోక్షంగా నిర్వహించేందుకు రూ. 750 రుసుము చెల్లించారు

## శక్తిశాట్ మిషన్‌కు ఎంపికైన జెస్సీని
## అభినందించిన మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం, జూలై 25 (నందిపత్రిక ) :- మిషన్ శక్తిశాట్‌కు ఎంపికైన తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం బాలికోన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని కందుల



జెస్సీని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఘనంగా సత్కరించి అభినందించారు. రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని జెస్సీ ఆమె తల్లిదండ్రులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్టమొదటి గ్లోబల్ ఆల్ గర్ల్స్ లూనార్ క్యూబ్ శాట్ మిషన్ అయిన శక్తిశాట్‌కు దేశవ్యాప్తంగా 21 మంది విద్యార్థినులు ఎంపికవ్వగా, ఆంధ్రప్రదేశ్ నుండి జెస్సీ ఒక్కరే ఎంపిక కావడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ అంతరిక్ష పరిశోధనల వైపు అడుగులు వేస్తున్న జెస్సీ ప్రయాణం ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శనీయమని తెలిపారు. శాటిలైట్ రూపకల్పనలో అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలతో కలిసి పనిచేసే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. శిక్షణ, పర్యటన నిమిత్తం జెస్సీకి అవసరమైన స్మార్ట్‌ఫోన్, ఉచిత విమాన ప్రయాణ టికెట్లు, వసతి సౌకర్యాలు ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు

## అగనంపూడి శ్రీ షిరిడి సాయిబాబా
## మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి
## మహోత్సవం -- ప్రముఖులకు ఆహ్వానం!

అగనంపూడి, జూలై 25(నందిపత్రిక ) శ్రీ షిరిడి సాయిబాబా భక్తులకు శుభవార్త! అగనంపూడి శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఈ నెల 29వ తేదీన శ్రీ గురుపౌర్ణమి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర వేడుకను పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు ప్రముఖులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో గాజువాక శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మాజీ ఏపీ టెక్నాలజీ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి,మాజీ డిప్యూటీ





మేయర్ దొరబాబు కి షిర్డీ సాయి సేవా సమితి అధ్యక్షులు శ్రీ కొయ్య వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ధర్మాల వ్యాసశర్మ తదితరులు ఈ ప్రముఖులను మర్యాద పూర్వకం గా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా గురుపౌర్ణమి మహోత్సవం యొక్క విశిష్టతను నిర్వాహకులు ప్రముఖులకు వివరించారు. సాయిబాబా ఆశీస్సులతో ఈ వేడుకలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సాయి నామసంకీర్తన మరియు భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. సాయి సేవా సమితి సభ్యుల ఆహ్వానానికి పల్లా శ్రీనివాస్, శ్రీ కొయ్య ప్రసాద్ రెడ్డి, మరియు శ్రీ దొరబాబు సానుకూలంగా స్పందించారు. గురుపౌర్ణమి మహోత్సవానికి తప్పకుండా హాజరై శ్రీ షిరిడి సాయిబాబా ఆశీస్సులు పొందడం తో పాటు, అక్కడి భక్తులను కలుసుకుంటామని వారు హామీ ఇచ్చారు. షిర్డీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరగనున్న ఈ గురుపూర్ణిమ మహోత్సవంలో సాయిభక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని, సాయిబాబా కృపకు పాత్రులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా సమితి అధ్యక్షులు శ్రీ కొయ్య వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ధర్మాల వ్యాసశర్మ విజ్ఞప్తి చేశారు

## కొండకొప్పాక పైడితల్లి అమ్మవారి జాతరకు 'ఎం వి ఆర్' కి ఘన ఆహ్వానం.

అనకాపల్లి,జూలై 25(నందిపత్రిక ) నియోజక వర్గ పరిధి అనకాపల్లి మండల



లోని కొండకొప్పాక గ్రామంలో ఈ నెల 28 వ తేదీన అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా ఎం.వి.ఆర్ ట్రస్ట్ అధినేత, బీజేపీ నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) కి ఆలయ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వక ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని నర్సింగరావుపేట పరిధిలోగల ఎం.వి.ఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన ఆలయ కమిటీ ధర్మకర్తలు మరియు ప్రతినిధులు ఎం వి ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి, నూతనంగా ముద్రించిన అమ్మవారి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రతి ఏటా అత్యంత కోలాహలంగా జరిగే ఈ గ్రామ జాతర మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలకు శ్రీ పైడితల్లి అమ్మవారి దివ్య ఆశీస్సులు మెండుగా లభించేలా వేడుకలను దిగ్విజయం చేయాలని వారు ఎం వి ఆర్ కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

## చోడవరం మినర్వా పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ

అనకాపల్లి/ చోడవరం, జూలై 25(ఆంధ్రప్రదేశ్ సమాచారం దినపత్రిక)



అనకాపల్లి జిల్లాచోడవరం మినర్వా పాఠశాలలో విద్యార్థి నాయకత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇన్వెస్టిచర్ సెరిమనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి




చోడవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అప్పల రాజు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థి నాయకులుగా ఎన్నికైన వారికి బ్యాడ్జీలు అలంకరించి, నాయకత్వ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సి.ఐ.అప్పల రాజు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలోనే కాకుండా విలువలు, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణ శిల్పులని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మినర్వా విద్యాసంస్థల వ్యవస్థాపకులు డి.వి.ఎస్. రాజు (రమేష్) గారుడైరెక్టర్ అవినాష్ , రత్న ఫంక్షన్ హాల్ అధినేత రాజా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి సన్నిధిలో 'ఫిల్మ్ నెస్ట్ మూవీస్' ప్రొడక్షన్ నెం. 3 స్క్రిప్ట్ పూజా




విశాఖపట్నం, జూలై 25(నందిపత్రిక ) విశాఖ నగర ఇలవేల్పుగా విరాజిల్లుతున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో, 'ఫిల్మ్ నెస్ట్ మూవీస్' పతాకంపై



రూపుదిద్దుకుంటున్న ప్రొడక్షన్ నెం. 3 చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పూజా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. మహిళల భావోద్వేగాలు మరియు వారి కలల సాకారమే ప్రధానాంశంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంపై చిత్ర పరిశ్రమలోనూ, ప్రేక్షకుల్లోనూ మంచి ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా చిత్ర రైటర్ & డైరెక్టర్ ఉదయ్ సూర్య మీడియాతో మాట్లాడుతూ ప్రతి అమ్మాయి జీవితంలో పెళ్లి, ఆ తర్వాత వచ్చే కుటుంబ బాధ్యతల కారణంగా వెనుకబడిన వారి స్వప్నాలు, కలలను తిరిగి ఏ విధంగా సాకారం చేసుకుంటుందనే సున్నితమైన అంశం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ప్రతి మహిళా తప్పకుండా చూసి కనెక్ట్ అయ్యేలా ఈ భావోద్వేగ చిత్రాన్ని రూపొందిస్తున్నాము"అని తెలిపారు. వచ్చే నెల (ఆగస్టు) 1వ తేదీ నుంచి విశాఖపట్నం మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. కేవలం 10 నుంచి 15 రోజుల వ్యవధిలోనే ఈ పూర్తి షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేయాలని చిత్ర యూనిట్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ స్క్రిప్ట్ పూజా కార్యక్రమంలో శ్రీ నేత్రి, కో-డైరెక్టర్ బత్తిన సూర్యనారాయణ, జీవి త్రినాథ్, సంగీత దర్శకుడు ప్రదీప్ చంద్ర, నిర్మల, ఎం.టి. రాజు, నరేష్ తేజ, రాకి, అసోసియేట్ డైరెక్టర్లు పుష్యమి, దుర్గ, అలాగే ప్రొడక్షన్ మేనేజర్ సూర్యప్రకాష్ తదితర సినీ యూనిట్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభమైన ఈ చిత్రం ఘనవిజయం సాధించాలని వారంతా ఆకాంక్షించారు.

## తొలి ఏకాదశి ఉత్సవాలకు శ్రీకారం

అనకాపల్లి, జూలై 25(నందిపత్రిక ) దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవుని





గుమ్మం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి శనివారం నుండి పవిత్ర ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో మొదటి రోజు ఆలయ మండపంలో సంకల్పం, దీక్షాధారణ, పంచగవ్య, ప్రాశన,మృత్సంగ్రహణం పూజలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో. ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో కే చందర్ తేజ, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్, ధర్మకర్తలు మడగల శ్రీనివాసరావు, గుండా వెంకట్ సాయి, గోలి మురళి, సిహెచ్ నూకరాజు, కొణతాల అరుణ, బొడ్డేడ ఉమా శేషు లక్ష్మి, కింతాడ బాల నాగేంద్ర, పెట్ల నిఖిత, కంద్రకొండ లక్ష్మి, భక్తులు తదితరులు.

## జగన్నాథ స్వామివారి తిరుగు రథయాత్ర ఘనంగా ప్రారంభం

అనకాపల్లి, జూలై 25 (నందిపత్రిక ) అనకాపల్లి గవరపాలెం అగ్రిమరిచెట్టు





వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథయాత్ర మహోత్సవ భాగంగా గూడ్స్ రోడ్ ఇంద్ర హాల్లో కొలువైన కొలువైన శ్రీ సుభద్రా బలబద్ర శ్రీ జగన్నాథ్ స్వామి వారు మాజీమంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామివారి నవరాత్రులు పూర్తి చేసుకొని శనివారం తిరుగు రథయాత్ర ప్రారంభమైంది. ఉదయం స్వామివారు భక్తులకు కల్కి అవతారంలో దర్శనమిచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు, సుభద్రా బలభద్ర జగన్నాథ్ స్వామివారిని రథంపై అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించార. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుగు రథయాత్రలు ని అనకాపల్లి నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) ప్రారంభించి. అన్నదానాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమాధాన్ని నిర్వహించారు, సిఐలు ప్రేమ్ కుమార్,వెంకటనారాయణ,ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ రథయాత్ర గూడ్స్ రోడ్ ఇంద్రజమ్మ హాల్లుండి నుంచి బయలుదేరి మల్ల వీధి, గాంధీ బొమ్మ జంక్షన్ పెరుగు బజార్ మెయిన్ రోడ్ నెహ్రూ చౌక జంక్షన్ నుంచి వేల్పుల వీధి చెసారు.

## రావులపాలెంలో ముద్రగడ పద్మనాభం సంతాప సభ.. ఆలమూరు నుండి భారీగా తరలిన ప్రజానీకం

ఆలమూరు / రావులపాలెం, జూలై 25 (నందిపత్రిక ) ఇటీవల స్వర్గస్తులైన మాజీ మంత్రి, ప్రముఖ కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం సంతాప సభ రావులపాలెం సి.ఆర్.సి. వేదికగా వైయస్సార్‌సీపీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్




కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంతాప సభకు ఆలమూరు నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్, కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా వందలాది మంది మహిళలు, పురుషులు బైక్ ర్యాలీగా భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కూడా హాజరై నివాళులు అర్పించారు. సభ ప్రారంభంలో ముద్రగడ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. 1988లో కిర్లంపూడిలో కాపు రిజర్వేషన్ల కోసం ముద్రగడ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తనపై ఉన్న అభిమానంతో సొంత గేదెను రూ. 750లకు అమ్మి, 60 మందితో లారీపై కిర్లంపూడి వెళ్లి సంఘీభావం తెలిపిన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆనాడు తన నిబద్ధతను గుర్తించి ముద్రగడ దంపతులు తనను పిలిపించుకుని కొత్త బట్టలు పెట్టి ఎంతో ఆప్యాయంగా ఆదరించారని తెలిపారు. ఆయన బతికి ఉన్నంత కాలం తనను ఎంతో అభిమానించే వారన్నారని, ముద్రగడ మరణం కాపు జాతికే కాక బడుగు, బలహీన వర్గాలకు తీరని లోటని ఆయన ఉద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ప్రెసిడెంట్ చల్లా నానాజీ, వైస్ ప్రెసిడెంట్ శ్రీపతి సూర్యనారాయణ, కాపునాడు మండలం ప్రెసిడెంట్ గొర్రిపూడి పెదకాపుతో పాటు చల్లా కుటుంబసభ్యులు, వివిధ గ్రామాల సంఘ నాయకులు, మహిళలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మామిడాడ మణికంఠ దేవాలయంలో ముగిసిన వారాహి అమ్మవారి గుప్త నవరాత్రులు

పెదపూడి /గొల్లలమామిడాడ, జూలై 25గొల్లలమామిడాడ కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ బిక్కవోలు రోడ్డు నందు వెలసిన శ్రీ వారాహి అమ్మవారి మొదటి గుప్త నవరాత్రి మహోత్సవములు వైభవంగా ముగిసాయి శనివారం 11వ రోజు తెల్లవారుజామున 3 గంటలకు అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు త్రిపాటి సుబ్రహ్మణ్య శర్మ అనంత పద్మనాభచార్యులు ఆధ్వర్యంలో కుంభాన్ని నివేదించి హారతులు సమర్పించి కర్పూర హారతులు మంగళ వాయిద్యాలు నడుమ తెల్లవారుజాము నాలుగు గంటలకు ఊరేగింపుగా తుల్యభాగలు అమ్మవారిని నిమజ్జనం కావించారు అనంతరం వారాహిమాలదారులు దీక్ష విరమణ కార్యక్రమం నిర్వహించారు అమ్మవారికి మహానివేదన గ్రామ శాంతి కోసం మరియు నవరాత్రులలో అమ్మవారి ఉత్సవానికి సహకరించిన ప్రతి ఒక్క కుటుంబశీ చల్లగా ఉండాలంటూశ్రీ వారాహి అమ్మవారికి, శ్కనకదుర్గ అమ్మవారి కి మహా నివేదన (చలిమిడి, పానకం, బూరీ,గారి, పరమాన్నం)ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించింది ఈ సందర్భంగా కన్వీనర్ ద్వారంపూడి యువరాజ రెడ్డి మాట్లాడుతూ



సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కమిటీ తరపున కృతజ్ఞతలు తెలుపుతూ వారాహి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని తెలియచేశారు కార్యక్రమంలో అధ్యక్షులు సత్తి భగవాన్ రెడ్డి కార్యదర్శి మండ రాజారెడ్డి కోశాధికా రెడ్డి ఆర్కే రెడ్డి మోహన్ రెడ్డి కొండారెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ వేదికపై ఫెర్టీ9 రాజమహేంద్రవరం ప్రతిభ

రాజమహేంద్రవరం, జూలై 25 (నందిపత్రిక )



ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం సందర్భంగా ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు పొందింది. ఈశ్రే 2026 సదస్సులో నాలుగు పరిశోధనా పత్రాలు, ఒక ఓరల్ ప్రజెంటేషన్ తో పాటు జపాన్‌లోని టోక్యో అంతర్జాతీయ సదస్సులో నాలుగు పరిశోధనా పత్రాలు, ఆస్పిర్ కాన్ఫరెన్స్‌లో 11 పరిశోధనా పత్రాలను ఫెర్టీ9 వైద్య నిపుణులు సమర్పించారు. గత ఐదేళ్లుగా నిర్వహించిన ఐయుఐ చికిత్సల ఫలితాల ఆధారంగా మారుతున్న జీవనశైలి, ఉద్యోగ ఒత్తిడి, నైట్ షిఫ్ట్‌లు, పురుషులలో వీర్య నాణ్యత తగ్గడం, డీఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్ పెరగడం వంటి అంశాలు సంతానోత్పత్తిపై చూపుతున్న ప్రభావాన్ని ఈ పరిశోధనల్లో విశ్లేషించారు. దేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతున్న నేపథ్యంలో తెలంగాణలో 1.8, ఆంధ్రప్రదేశ్‌లో 1.7గా నమోదు నమోదైందని ఫెర్టీ9 తెలిపింది. మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, ఆలస్య వివాహాలు సంతానోత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, సరైన సమయంలో నిపుణులను సంప్రదిస్తే ఫలితం ఉంటుందని వైద్యులు అశ్విని వుయ్యూరి, సౌమ్య వరుదు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఫెర్టీ9 సెంటర్‌లో అత్యాధునిక సాంకేతికత, అంతర్జాతీయ ప్రమాణాలతో వ్యక్తిగత చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం సందర్భంగా రోజువారీ ఇంజెక్షన్ల నొప్పిని తగ్గించే నీడిల్-ఫ్రీ ఐవీఎఫ్ సేవలను తమ 11 కేంద్రాల్లో అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ ప్రకటించింది. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారంగా ఐవీఎఫ్ విజయశాతాన్ని పెంచడంపై పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో గర్భస్రావాలు, ఇంప్లాంటేషన్ వైఫల్యాల నివారణకు ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి దంపతులకు ఆధునిక సేవలు అందిస్తామని చెప్పారు. రెండు రాష్ట్రాల్లోని 11 కేంద్రాల ద్వారా ఫెర్టీ9 నాణ్యమైన ఫెర్టిలిటీ సేవలను కొనసాగిస్తోంది

# ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌కు కంబాల భరోసా

## సభ్యుల భీమా కోసం రూ. 1.50 లక్షల ఆర్థిక సాయం



రాజమండ్రి, జూలై 25 (నందిపత్రిక ) రాజమండ్రి ప్రెస్ క్లబ్ సభ్యులైన జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్ కోసం రామసేన వ్యవస్థాపకులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రూ. 1,50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శనివారం ప్రెస్ క్లబ్‌ను సందర్శించిన ఆయన, ఈ సహాయానికి సంబంధించిన చెక్కును ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత బాల విజయసారథి, జనరల్ సెక్రటరీ వేణుగోపాల స్వామి (గోపి)లకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. రాత్రింబవళ్లు శ్రమించే విలేకరులకు ఆరోగ్య భద్రత ఎంతో అవసరమని, ప్రతి సభ్యుడికి రూ. 15 లక్షల బీమా వర్తించేలా తన వంతుగా ఈ సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ లో మరో అంతస్తు నిర్మాణం, జిమ్ ఏర్పాటుతో పాటు భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడానికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఉదారంగా స్పందించి తక్షణమే ఆర్థిక సాయం అందించిన కంబాల శ్రీనివాసరావుకు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సారధి, గోపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శ్రీపాద పురుషోత్తం కుమార్, ఉపాధ్యక్షులు గంగాధర్, సంయుక్త కార్యదర్శి కృపానందం, ప్రసాద్, సభ్యులు పాలపర్తి శ్రీనివాస్, ఈశ్వర్, కొట్టే మధు, సత్యనారాయణ, సీసీసీ గోపాలకృష్ణ, చంటి తదితర సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు పాల్గొన్నారు

# ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు

సీతానగరం,జూలై 25(నందిపత్రిక ) నేషనల్






ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మరియు గండిపోసమ్మ తల్లి ఎరుకల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మానుపాటి అంజిబాబు అధ్యక్షతన మండల కేంద్రం నాలుగు బొమ్మ సెంటర్ నందు తొలి ఏకాదశి పండుగను పురస్కరించు కుని ఏకలవ్యుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానుపాటి అంజిబాబు మాట్లాడుతూ శనివారం ఏకలవ్యుణి జయంతి సందర్భంగా భారీ కేకును కట్ చేసి పలువురుకు స్వీట్స్ పంచడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలోనే ఎరుకుల సామాజిక పెద్దలను పూలమాలలతోనూ, సాలువాలతోనూ ఘనంగా సన్మానించామని అన్నారు. తొలి ఏకాదశి సందర్భంగా ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళు లర్పించామన్నారు. ఎరుకుల కులస్థులు అనాదిగా నిరాదరణకు గురవుతున్నారని ప్రభుత్వాలన్ని వారికి ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఎరుకుల అభివృద్ధికి భాద్యతాయుతంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏకలవ్య జయంతిని మహాభారత కాలపు గొప్ప విలుకాడు,గురుభక్తికి ప్రతిరూపమైన ఏకలవ్యుని స్మరించుకుంటూ ప్రతి ఏటా ఆషాఢ మాసంలో తొలి ఏకాదశి రోజున జరుపుకుంటారని ముఖ్యంగా ఎరుకుల కులస్థులు,గిరిజనులు మరియు ఆదివాసీ సంఘాల వారు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గురువుపై అచంచలమైన భక్తి,స్వయంకృషితో విలువిద్యలో అసాధారణ ప్రతిభ సాధించడం,అంకితభావం వంటి గుణాలను భావితరాలకు చాటిచెప్పడానికి ఈ దినాన్ని వేడుకలా జరుపుకుంటారని కొనియాడారు. మండల కేంద్రం నందు ఏకలవ్యుడు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ను కోరడం జరిగిందని అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో ఎంతోమంది నాయకులు వస్తున్నారు వెళ్తున్నారే తప్ప మా సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ మాజీ సర్పంచ్ కోంద్రపు ముత్యాలు,కాతా సత్యనారాయణ, మట్ట కాపు, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ సెక్రెటరీ మానుపాటి సూర్యనారాయణ,కూతాడి శ్రీను,పీరుగాని పోసియ్య,పీరుగాని యేసు,గాడ ప్రసాద్, కూతాడి పెద్ద శివ,కూతాడి దుర్గ,కూతాడి పెద్ద దుర్గ,పీరుగాని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం ! పల్లా శ్రీనివాసరావు సమగ్ర సమీక్ష

విశాఖపట్నం, జూలై 25(నందిపత్రిక )



ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఈరోజు అత్యున్నత స్థాయి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని విజయవంతం చేయడానికి ప్రతి విభాగం పక్కా ప్రణాళికతో, పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. రవాణా ల్యాజిస్టిక్స్, బస్సుల మ్యాపింగ్, జనసమీకరణ మేనేజ్‌మెంట్, పార్కింగ్ సౌకర్యాలు మరియు ట్రాఫిక్ నియంత్రణపై విస్తృత చర్చ. భద్రతా ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, భోజన వసతులు, పారిశుధ్య చర్యలు, ప్రోటోకాల్ నిబంధనలు మరియు ప్రత్యేక ఈవెంట్ సమన్వయంపై అధికారులకు దిశానిర్దేశం. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్ట్ విశిష్టతను ప్రతిబింబించేలా ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని ఆదేశం. ఉత్తరాంధ్ర వ్యాప్తంగా చారిత్రాత్మక జనసమీకరణ, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి దాదాపు లక్ష మంది, మొత్తంగా ఉత్తరాంధ్ర వ్యాప్తంగా సుమారు మూడు లక్షల మంది ప్రజలు ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొనేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పల్లా వెల్లడించారు. ప్రధానమంత్రి కార్యాలయం నిర్దేశించిన ప్రోటోకాల్స్ ప్రకారం, ప్రజల సౌకర్యం, భద్రత మరియు సులువైన రాకపోకలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు.

భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ప్రపంచ స్థాయి విమానాశ్రయం

ఈ ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను వివరిస్తూ.. విశాఖపట్నం నగరం నుండి విమానాశ్రయం దూరంగా ఉందనే అపోహలను కొందరు వ్యక్తం చేసినప్పటికీ, భవిష్యత్ జనాభా పెరుగుదల, ప్రాంతీయ విస్తరణ మరియు అంతర్జాతీయ విమానయాన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని సుదూర ఆలోచనతో ఈ ప్రాజెక్ట్‌ను రూపకల్పన చేసినట్లు స్పష్టం చేశారు. ప్రారంభోత్సవ వేడుకల్లో ఉత్తరాంధ్ర సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పేలా అనేక ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో ప్రసిద్ధ 'థింసా' నృత్యంతో పాటు ఇతర సంప్రదాయ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి అన్నారు.

# చిన్నారికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆర్థిక సాయం



జగ్గంపేట, జూలై 25 (నందిపత్రిక ) కాకినాడకు చెందిన నాలుగేళ్ల చిన్నారి మోసెస్ రాయల్ అరుదైన వ్యాధితో బాధపడుతుండటంతో, వైద్య పరీక్షల నిమిత్తం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్నారి వైద్య పరీక్షలకు రూ. 4 లక్షలు ఖర్చవుతుందని కలెక్టరేట్ వద్ద కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేయగా, అక్కడే ఉన్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తక్షణమే స్పందించారు. రూ. 2 లక్షల సాయం అందిస్తామని భరోసా ఇచ్చి జగ్గంపేట క్యాంప్ కార్యాలయానికి రప్పించారు. దరఖాస్తు స్వీకరించిన వెంటనే ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణితో మాట్లాడి వారి చేతుల మీదుగా రూ. 2 లక్షల చెక్కును అందించారు. చిన్నారికి వైద్యుల సూచనల ప్రకారం మలేషియాలో పరీక్షలు నిర్వహించాల్సి ఉందని, అనంతరం చికిత్స కోసం రూ. కోటిన్నర వరకు ఖర్చవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చిన్నారి ప్రాణాలు కాపాడేందుకు కూటమి నాయకులు, ప్రజలు ముందుకు వచ్చి ఆర్థికంగా అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. మానవత్వంతో స్పందించి తక్షణ సాయం అందించిన ఎమ్మెల్యే కుటుంబానికి చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# మంత్రి నారా లోకేష్ తోనే విద్యావ్యవస్థలో నూతన వరవడి

కిర్లంపూడి, జూలై 25 (నందిపత్రిక ) జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని



శృంగరాయునిపాలెం గ్రామంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు బద్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసిందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో ప్రభుత్వ విద్యావ్యవస్థ కార్పొరేట్ పాఠశాలలకు పోటీగా రూపుదిద్దుకుందని చెప్పారు. ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ద్వారా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య అవగాహన పెరిగి పిల్లల భవిష్యత్తుకు మెరుగైన పునాది పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను చైర్మన్ వనపర్తి వీరభద్రరావు బద్రి సత్కరించి, విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పట్టు చంటిబాబు, తిరుమల సత్యానందం, బొజ్జపు శ్రీను, ఎంపీటీసీ గరగా గోవింద్, తెలుగుదేశం పార్టీ మాజీ మండల కార్యదర్శి గొడే బాల, విద్యా కమిటీ చైర్మన్ పిల్ల అప్పారావు, తెలుగుదేశం నాయకులు గొడే బోసు, వనపర్తి జోగేంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# క్లోమములో కంతిని తొలగించి వృద్ధుని ప్రాణాలు కాపాడిన, కిమ్స్ వైద్యులు

అమలాపురం, జూలై 25 (నందిపత్రిక ) క్లోమములో కంతితో బాధపడుతున్న 68 ఏళ్ల వృద్ధునికి సంక్లిష్టమైన శస్త్రచికిత్స అందించి ప్రాణాలు కాపాడినట్లు కిమ్స్ మెడికల్ డైరెక్టర్




డాక్టర్ హరి కిరణ్ వర్మ తెలిపారు. చింతాడ గురువు గ్రామానికి చెందిన చిట్యాల దోసయ్య నాయుడు గత ఆరు నెలలుగా క్లోమము సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. అమలాపురం, కాకినాడ, రాజమండ్రిలలో చికిత్స పొందగా, వ్యాధి తీవ్రత వల్ల హైదరాబాద్ వెళ్లాలని వైద్యులు సూచించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల వెళ్లలేక అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకన్న బాబును సంప్రదించారు. వైద్య పరీక్షల్లో కంతి పరిసర రక్తనాళాల పొరకు అతుక్కుని ఉన్నట్లు గుర్తించారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకన్న బాబు, మత్తు వైద్యులు డాక్టర్ వై వి రావు, క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ భరత్, సర్జన్ డాక్టర్ దత్తలతో కూడిన వైద్య బృందం జులై 15న “విపుల్స్ సర్జరీ” నిర్వహించింది. పది గంటల పాటు శ్రమించి కంతిని రక్తనాళపు పొరతో సహా తొలగించి, ఆ పొరను పునర్నిర్మించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా అందించిన ఈ చికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని ఇంటికి వెళ్లారు. విజయవంతంగా సర్జరీ పూర్తి చేసిన వైద్య బృందాన్ని కిమ్స్ చైర్మన్ కే వి వి సత్యనారాయణ రాజు, మేనేజింగ్ డైరెక్టర్ రవి కిరణ్ వర్మ అభినందించారు

# ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో వైభవంగా తొలిఏకాదశి వేడుకలు



ర్యాలి, జూలై 25 (నందిపత్రిక ) ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న జగన్మోహినీ కేశవ స్వామి దేవస్థానంలో తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు విశేషంగా తరలివచ్చారు. పవిత్రమైన ఈ రోజున స్వామివారిని దర్శించుకున్న భక్తులు, అనంతరం దేవస్థానంలో నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ర్యాలి గ్రామస్థులు, లలితా పారాయణదారులు ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామ పారాయణతో పాటు శ్రీ మణిద్వీప పారాయణలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి నేతృత్వంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం, అన్నదాన ఏర్పాట్లను పూర్తి స్థాయిలో పర్యవేక్షించారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com